మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

శుక్రవారం 20 డిసెంబరు 2024 పేజీలు 8

# రాష్ట్రస్థాయి పోటీలలో సత్తా చాటాలి

- విజయవంతంగా ముగిసిన జిల్లాస్థాయి సీఎం కప్ పోటీలు
- మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్‌నగర్ స్పోర్ట్స్ మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్ పట్టణంలో స్టేడియం గ్రౌండ్‌లో గత మూడు రోజుల నుండి జరిగిన సి.ఎం.కప్ జిల్లా స్థాయి పోటీలు గురువారం ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామ స్థాయి నుండి క్రీడాకారులను ప్రోత్సహించేందుకు సి.ఎం.కప్ పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. జిల్లా స్థాయి సి.ఎం.కప్ పోటీల 36 క్రీడలలో నిర్వహించినట్లు తెలిపారు క్రీడలలో పాల్గొనడం ముఖ్యమని అన్నారు. జిల్లా స్థాయిలో విజేతలుగా నిలిచి రాష్ట్ర స్థాయిలో పాల్గొని జిల్లా సత్తా చాటాలని ఆమె అన్నారు. అదేవిధంగా క్రీడాకారులు గెల్పోవటములను సమానంగా స్వీకరించాలని సూచించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి క్రీడలకు పెద్ద పీట వేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి, డిప్యూటీ సి.ఎం.లు క్రీడా పాలసీ రూపొందించి తాలూకా,మండల కేంద్రంలో క్రీడా ప్రాంగణాలు అభివృద్ధి చేస్తుందని తెలిపారు. క్రీడా ప్రాంగణాలు కుల మతాలకు అతీతంగా క్రీడా కారుల మధ్య స్నేహ బావం,ఐక్యత పెంపొదిస్తుందని అన్నారు.క్రీడలలో రాణించి ఎందరో నేడు ఉన్నతాధికారులుగా పని చేస్తున్నారని అన్నారు. అనంతరం క్రీడలలో గెలుపొందిన వారికి జిల్లా కలెక్టర్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, అతిథులు సర్టిఫికెట్, ట్రోఫీ,మెమోంటో లు అంద చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత, జడ్.పి.సిఈ.ఓ వెంకట రెడ్డి,పశు సంవర్ధక శాఖ జె.డి.మధుసూదన్ రెడ్డి,జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీనివాస్, క్రీడా వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు





# విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

- విద్యా, వైద్య రంగాలకు ప్రభుత్వం పెద్దపీట
- ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ
- సాంఘిక సంక్షేమ గురుకులం, ప్రభుత్వ ఆసుపత్రిలను తనిఖీ





**లింగాల, మేజర్‌న్యూస్:** విద్యార్థులు చదువులో రాణించినప్పుడే ఉజ్వల భవిష్యత్తు సాధించవచ్చునని అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. గురువారం మండల కేంద్రమైన లింగాలలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాల అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రులను అకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాలలో విద్యార్థులతో సమావేశమై ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే చక్కని క్రమశిక్షణ అలవర్చుకొని, సన్మార్గంలో పయనిస్తు ప్రణాళిక బద్ధంగా ఇష్టపడి చదువుతూ నిర్దేశించుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. చదువుకోవాలని కోరిక బలంగా ఉన్నప్పుడు ఎంతటి ఉన్నతమైన లక్ష్యాన్నైనా సులువుగా సాధించవచ్చునని, చదువుకు పేదరికం అడ్డు ఆటంకం కాదని అన్నారు. విద్యా ప్రమాణాలు పెంచేందుకు ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో, గురుకులాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తూ అమలుపర్చుతున్న పథకాలను ప్రతి ఒక్కరు వాటిని సద్వినియోగ పరుచుకొని ప్రభుత్వ లక్ష్యం సిద్ధించే విధంగా పాటుపడాలి అన్నారు. నల్లమల్ల ముద్దుబిడ్డ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో ఎన్నడూ లేని విధంగా విద్యార్థులకు కాస్మోటిక్ మేస్ చార్జీలను పెంచి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారని వెల్లడించారు. ప్రతి వ్యక్తికి తెలివితేటలు ఉంటాయని దాన్ని సద్వినియోగం చేసుకుంటూ ముందుకు వెళ్లాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యంగా ఉన్నప్పుడే చదువు పట్ల ఆసక్తి కలిగి రాణించగలరని అన్నారు. ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ విద్యార్థులకు మెనూ ప్రమాణాలను పాటిస్తూ పౌష్టికమైన ఆహారాన్ని అందించాలని ఆదేశించారు. నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలు, వివిధ గురుకుల పాఠశాలలో ఈ ఏడాది పదవ తరగతి వార్షిక పరీక్షల్లో ప్రతిభా కనబరిచిన ముగ్గురేసీ విద్యార్థులకు వేరువేరుగా బంగారు,వెండి, కాంస్య ప్రోత్సాహక పథకాలను సిబిఎం ట్రస్టు నుండి అందజేసే

మిగతా 2లో

# చదువుతోపాటు క్రీడలు ముఖ్యమే

- క్రీడాకారులు సీఎం రేవంత్ రెడ్డిని ఆదర్శంగా తీసుకోవాలి
- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి చిన్నారెడ్డి







**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** చదువుతో పాటు క్రీడలకు అంతే ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా జి. చిన్నా రెడ్డి అన్నారు. డిసెంబర్ 17 నుండి 19 వరకు నిర్వహించిన ముఖ్యమంత్రి కప్ క్రీడల ముగింపు కార్యక్రమం గురువారం స్థానిక బాలుర జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించగా జిల్లా కలక్టర్ ఆదర్శ్ సురభి తో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడలకు అంతే ప్రాధాన్యత ఇవ్వాలని అప్పుడే జీవితంలో రాణిస్తారని పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి స్వయంగా ఫుట్ బాల్ క్రీడాకారుడని, వనపర్తిలోనే విద్యాభ్యాసాలు పూర్తి చేసి ఇక్కడే ఇదే మైదానంలో ఆటలు ఆడుకున్నారని గుర్తు చేశారు. ఇప్పుడు ముఖ్యమంత్రిగా ఉంటూ హైదారాబాద్ లోని హెచ్.ఆర్.డి. క్యాంపస్ లో క్యాంప్ కార్యాలయం ఏర్పాటు చేసుకొని పక్కనే ఫుట్బాల్ మిదానం ఏర్పాటు చేయించి ప్రతి రోజూ గంట సేపు ఫుట్బాల్ ఆడుతారని దీనిని బట్టి ముఖ్యమంత్రి క్రీడలకు ఎంతటి ప్రాధాన్యత ఇస్తారో అర్థమపుతుందన్నారు. రాష్ట్ర స్పోర్ట్స్ అధారిటీ చైర్మన్ శివసేన రెడ్డి సైతం వనపర్తి జిల్లా వాసి అని చెప్పారు. వనపర్తి జిల్లాలో అనేక విద్యాలయాలు ఉన్నాయని, విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలు అందుకోవాలని ఉద్బోధించారు. ఇప్పుడు క్రీడలు నిర్వహిస్తున్న క్రీడా ప్రాంగణం ఒకప్పుడు చవుడు భూమిగా ఉండేదని క్రీడా మైదానం తీర్చిదిద్దడంలో తనవంతు పాత్ర సైతం ఉందని తెలిపారు. జిల్లాలో విద్యా వికాసానికి



# ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పరిశీలించిన కలెక్టర్





**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి మండల పరిధిలోని రఘుపతి పేట గ్రామంలో నిర్వహిస్తున్న ఇంటింటి ఇందిరమ్మ ఇండ్ల సర్వేను గురువారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి సర్వే చేస్తున్న ప్రక్రియను పరిశీలించారు. సర్వే ఏ విధంగా నిర్వహిస్తున్నారని సెక్రెటరీ భారతమ్మ ను అడిగి తెలుసుకున్నారు, సర్వే పక్కాగా నిర్వహించి, త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు, అనంతరం రఘుపతి పేట వాగు ను కలెక్టర్ పరిశీలించారు, వాగు దాటేటప్పుడు రైతులు, బాటసారులు ముందు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా సెక్రెటరీ, సిబ్బందికి ఆదేశించారు, ఉద్రుతంగా వాగు ప్రవహించినప్పుడు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయా గ్రామాల ప్రజలు కలెక్టర్ కు వివరించారు, వాగుపై వంతెన ఏర్పాటు చేయాలని కలెక్టర్ ను కోరారు.

## చదువుతోపాటు క్రీడలు ముఖ్యమే

**(మొదటి పేజీ తరువాయి)**

తనవంతు సహకారం అందిస్తానని తెలియజేశారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కప్ కు నెల రోజుల నుంచి సన్నాహకాలు చేసి గ్రామ, మండల, జిల్లా స్థాయిలో నేడు పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. మొత్తం 36 క్రీడా విభాగాల్లో క్రీడలు నిర్వహించగా 3600 మంది క్రీడాకారులు పాల్గొన్నట్లు తెలిపారు. ఇక్కడ జిల్లా స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులు డిసెంబర్ 27 నుండి రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొంటారని తెలిపారు. రాష్ట్రస్థాయిలో పాల్గొనేటప్పుడు ఒక వ్యక్తిగా కాకుండా తాను వనపర్తి జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్న విషయం మరచిపోవద్దని గుర్తుచేశారు. రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభ కనబరచి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, క్రీడాకారులు క్రీడాస్ఫూర్తిని చాటాలన్నారు. ఓడిన వారు కృంగిపోకుండ మరింత పట్టుదలగా ఆడి గెలుపొందాలని ఉద్బోధించారు. అనంతరం క్రీడల్లో మొదటి, రెండవ, తృతీయ స్థానంలో గెలుపొందిన క్రీడాకారులకు మెడల్స్, కప్‌లు బహుకరించారు. జిల్లా యువజన క్రీడల అధికారి సుధీర్ రెడ్డి, జి.పి. కిరణ్, డి.పి ఆర్. ఒ సీతారాం, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు

**(మొదటి పేజీ తరువాయి)**

విధంగా అందరికీ ఆదర్శనీయంగా నిలిచే విధంగా సన్మాన కార్యక్రమాలను చేపడుతూన్నట్లు వెల్లడించారు. గురుకులంలో చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకున్న వారి ఫోటోలను పాఠశాలలో విద్యార్థులు స్ఫూర్తిదాయకంగా నిలిచే విధంగా ఉంచాలని ఆదేశించారు. గురుకులాల విద్యార్థులకు ప్రభుత్వం ఎంతో ఖర్చుతో వసతులు కల్పిస్తున్న సాధారణ పాఠశాలల మాదిరిగానే ఫలితాలు రావడం దురదృష్టకరమని ఇప్పటినుంచి అయినా విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఏర్పరచుకుని మంచి ఫలితాలు పొందే విధంగా ఉపాధ్యాయ బృందం ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని సూచించారు.అనంతరం ప్రభుత్వాసుపత్రిని తనిఖీ చేసి రికార్డులను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో నెలకొన్న సమస్యల సత్వర పరిష్కారానికి చర్యలు చేపడుతూ ప్రభుత్వాసుపత్రిలో మౌలిక వసతిలో కల్పనకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రంగినేని శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు నాగేశ్వరరావు, మాజీ వైస్ ఎంపీపీ నారాయణ గౌడ్ ,జ్ఞానేశ్వర్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పూజారి వెంకటయ్య, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివ, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయలక్ష్మి, నందిని తదితరులు పాల్గొన్నారు.

## 70 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్న రూరల్ పోలీసులు

**పాలమూరు మేజర్ న్యూస్:** పేదలకు అందవలసిన ఉచిత రేషన్ బియ్యం పక్కదారి పడుతుండడంతో గురువారం స్థానిక రూరల్ పోలీసులు కాపుగాసి పట్టుకున్నారు. మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని స్థానిక రాజీవ్ గృహకల్ప సమీపంలో ఉన్న బాలాజీ ఇండస్ట్రీస్ కం రైస్ మిల్లులోనుంచి దాదాపు 70 క్వింటల్లా రేషన్ బియ్యాన్ని స్వాదినం చేసుకున్నారు. మిగతా రైస్ మిల్ లో పిడి ఎస్ బియ్యాన్ని ఎవరైనా అక్రమంగా తరలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, ఇతర వ్యక్తులు ఏ విధమైన సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని రూరల్ పోలిస్టేషన్ ఎస్ఐ విజయ్ కుమార్ తెలిపారు..

## కృష్ణ నూతన ప్రెస్ క్లబ్ ఎన్నిక



**కృష్ణ మేజర్ న్యూస్:** మండల నూతన ప్రెస్ క్లబ్ కమిటీని గురువారం ఎన్నుకున్నారు. మండల కేంద్రంలోని శ్రీ శ్రీ క్షీరలింగేశ్వరస్వామి దేవాలయ ప్రాంగణంలో పాత్రికేయుల ప్రత్యేక సమావేశంలో భాగంగా గౌరవ అధ్యక్షులు గురుప్రసాద్ అధ్వర్యంలో మండల నూతన ప్రెస్ క్లబ్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా గురుప్రసాద్, జగన్నాథ్, నూతన అధ్యక్షులుగా అశోక్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా కె.నర్సిములు, ఉపాధ్యక్షులు సూరేష్, నాగేంద్ర, కోశాధికారిగా చెన్నయ్య గౌడ్, కార్యవర్గ సభ్యులు కథలప్ప, దేవేంద్రప్ప, శేఖర్ గౌడ్, రాజు, శ్రీనివాస్, రాము, సురేష్ గౌడ్, మహేందర్, నరేష్, వెంకటేష్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ,నిబద్ధతతో పని చేస్తామని పేర్కొన్నారు. ఆనంతరం నూతన కమిటీ సభ్యులను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి రెండు రోజుల జైలు శిక్ష

**పాలమూరు మేజర్ న్యూస్:** మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి కోర్టు రెండు వేల రూపాయల జరిమనాతో పాటు రెండు రోజుల జైలు శిక్ష విధించినట్లు వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య తెలిపారు. గురువారం మహబూబ్ నగర్ 1 టౌన్ పరిధిలో వాహన తనిఖీల్లో మద్యం సేవించి నట్లు గుర్తించి కోర్టులో హాజరు పరిచయమన్నారు.మద్యం సేవించి వాహనం నడపడం రోడ్డు భద్రతకు ముప్పు ఏర్పడుతుందని, ప్రమాదంలో జరిగే అవకాశం ఉంటుందని, పౌరుడిగా ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని తెలిపారు.



## పోగొట్టుకున్న ఫోను బాధితునికి అప్పగింత



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల కేంద్రానికి చెందిన బత్తుల చెన్నకేశవులు తను పోగొట్టుకున్న సెల్ ఫోన్‌ను సిఈఐఆర్ పరిజ్ఞానంతో గుర్తించి బాధితునికి అప్పగించినట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు గ్రామానికి చెందిన చెన్నకేశవులు ఏప్రిల్ 1న కోదండరామస్వామి జాతరలో సెల్‌ఫోన్ పోగొట్టుకొని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకొని సి ఈ ఐ ఆర్ అనే సాంకేతిక పరిజ్ఞానంతో గుర్తించి గురువారం నాడు బాధితునికి సెల్ ఫోన్ అందించిన ఎస్ఐ తెలిపారు

## అమిత్ షా పై విమర్శలు అర్థరహితం

### - కాంగ్రెస్ ది చౌకబారు రాజకీయం

### - బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** కేంద్ర మంత్రి అమిత్ షా పై కాంగ్రెస్ విమర్శలు అర్థరహితం అని ఆపాట్టిది చౌక బారు రాజకీయమనీ నారాయణపేట జిల్లా బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ ఒక ప్రకటనలో విమర్శించారు.అమిత్ షా వ్యాఖ్యలను కాంగ్రెస్ వక్రీకరిస్తన్నారనీ దుయ్యబట్టారు. ఇది కాంగ్రెస్ పార్టీ చౌకబారు తనానికి నిదర్శనం అన్నారు. అంబేద్కర్‌ను ఆయన జీవిత పర్యంతం,అనంతరం పథకం ప్రకారం అవమానించిన చరిత్ర కాంగ్రెస్ దేనన్నారు. దానిని అమిత్ షా రాజ్యసభ సాక్షిగా నిరూపించారనీ అన్నారు.దానిని తట్టుకోలేక అమిత్ షా పై కాంగ్రెస్ తప్పుడు ఆరోపణలకు దిగిందని మండిపడ్డారు.తీవ్ర నిస్పృహలతో కూరుకుపోయిన కాంగ్రెస్ చివరికి అబద్ధాలు ప్రచారం చేసే స్థితికి కాంగ్రెస్ దిగజారిందని ఎద్దేవా చేసారు.

## హాస్టల్ విద్యార్థులకు యాంటీ డ్రగ్స్ పై అవగాహన చేసిన ఎస్ఐ



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని ఎస్సీ బీసీ హాస్టల్ ల విద్యార్థులకు గురువారం నాడు యాంటీ డ్రగ్స్ యాంటీఅబ్యుస్ పైన ఎస్సై నరేష్ కుమార్ అవగాహన కల్పించారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పాఠశాలకు క్రమశిక్షణగా రావడం తోటి విద్యార్థులతో ఫ్రెండ్షిప్ గా ఉండడం దురాలవాట్లకు దూరంగా ఉండడం విద్య పైనే శ్రద్ధ కనబరిచి ప్రణాళిక బద్ధంగా చదవడం వంటి అంశాలపై అవగాహన కల్పించారు దాదాపు 70 మంది విద్యార్థులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో హెచ్ఎం రమాకాంత్ హాస్టల్ వార్డెన్స్ జైపాల్ రెడ్డి రమేష్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఆర్టీసీ బస్సులో డీజిల్ చోరీ- కేసు నమోదు



**లింగాల,మేజర్ న్యూస్:** దొంగలు చేతివాటం ప్రదర్శిస్తూ నైట్ హాల్ట్ బస్సులో డీజిల్ చోరీ చేసిన సంఘటన గురువారం లింగాలలో జరిగింది. ఎస్ఐ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం కల్వకుర్తి డిపోకు చెందిన ఏపీ 22 జడ్ 0137 నెంబర్ గల హైదరాబాద్ వెళ్లె నైట్ హాల్ట్ ఆర్టీసీ బస్ లింగాల మండల కేంద్రంలోని ఒక పెట్రోల్‌బంక్‌లో బుధవారం రాత్రి 11 గంటలకు నిలిపి డ్రైవర్ సుల్తాన్ ఖాన్, కండక్టర్ జాఫర్ ఖాన్ నిద్రించారు. గురువారం తెల్లవారు జామున 5:30 గంటలకు హైదరాబాద్ వెళ్ళవలసి ఉంది.కాగా 5:00 సమయంలో డ్రైవర్ బస్సు టైర్లను పరిశీలిస్తుండగా డీజిల్ వాసన వస్తుండడంతో డీజిల్ ట్యాంకు ఖాళీ అయి ఉండడం గుర్తించారు. సుమారు 200 లీటర్ల దాకా డీజిల్ను గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించినట్లు తెలిపారు. సంఘటన స్థలాన్ని పోలీసులు డాగ్ స్క్వాడ్, క్లూస్ టీం ద్వారా నిశితంగా పరిశీలించినట్లు తెలిపారు. డ్రైవర్ సుల్తాన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే పకడ్బందీగా నిర్వహించాలి : ఎంపీడీవో వెంకట్రాములు



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** ఇంటింటిఇందిరమ్మ ఇండ్ల సర్వే పకడ్బందీగా నిర్వహించాలని ఎంపిడిఓ వెంకట్రాములు తెలిపారు. గురువారం మండలపరిధి లోని మార్చాల గ్రామంలో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే నమోదు ప్రక్రియను ఎంపీడీవో పరిశీలించారు, ఎలాంటి అవకతవకలు తావు లేకుండా ఇందిరమ్మ ఇండ్ల సర్వే నిర్వహించాలని పలు సూచనలు చేశారు, ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి రమేష్, సీనియర్ అసిస్టెంట్ ఫిరోజ్, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు నిజముద్దీన్, బారతమ్మ, భాస్కర్, ఫీల్డ్ అసిస్టెంట్ చంద్రయ్య తదితరులు ఉన్నారు.

## మార్కెట్ యార్డులో కొనుగోలుప్రారంభించాలి

### - రాష్ట్ర కమిటీ సభ్యులు గోపాస్ లక్ష్మణ్



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గోపాసు లక్ష్మణ్ మార్కెట్ కమిటీ చైర్మన్ రామారావుకు విన్నవించారు గురువారం మార్కెట్ యార్డును సందర్శించిన చైర్మన్ ని కలిసి మార్కెట్ యార్డ్ యొక్క పరిస్థితిని వివరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కొన్నిసంవత్సరాలుగా వృధాగా వదిలివేయడంతో వ్యాపారులు రైతుల దగ్గర తక్కువ ధరలకు కొనుగోలు చేసి మోసం చేస్తున్నారని అదే మార్కెట్ యార్డులో కొనుగోలు ప్రారంభిస్తే మధ్య దళారులనుండి రైతులకు ఉపశమనం కలుగుతుందని తెలిపారు. కోట్ల రూపాయలు పెట్టి మార్కెట్ యార్డును నిర్మిస్తే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం ఏమిటని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కొనుగోలు ప్రారంభించాలని వారు ఈ సందర్భంగా కోరారు.

## ప్రభుత్వ భూమిని కళాశాలకు అప్పగింత



**కోస్గి మేజర్ న్యూస్:**రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా కోస్గి మండల కేంద్రంలో గల పాలిటెక్నిక్ కళాశాలను గత సంవత్సరం ఇంజనీరింగ్ కళాశాల గా మారుస్తూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు ఇవ్వడంతో ప్రభుత్వం ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల గా ఉత్తర్వులు జారీ చేసింది. ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణం కొరకు సేకరించిన ప్రభుత్వ భూమి భూమి సర్వే నంబర్1737 లోగల 10 ఎకరాల 8 గుంటల భూమిని ఇంజనీరింగ్ కళాశాల కొరకు ప్రిన్సిపల్ శ్రీనివాస్ కు స్థానిక తహశీల్దార్ శ్రీనివాసులు ప్రొసీడింగ్ అందజేశారు.అదే విధంగా మహిళ డిగ్రీ కళాశాల నిర్మాణం కోసం పట్టణ సమీపంలోని సర్వే నెం 1809, 1811, 1812లలో గల ఐదు ఎకరాల ప్రభుత్వ భూమిని ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డికి ప్రొసీడింగ్‌లను అందించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో ఆర్ ఐ సుభాష్ రెడ్డి, సర్వేయర్ అరుణ తదితరులు పాల్గొన్నారు.

## మాధవ్‌ను సన్మానించిన అంబేడ్కర్ జాతర కమిటీ

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గా ఇటీవల ఎన్నికైన టి.మాధవ్‌ను గురువారం అంబేద్కర్ జాతర కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అంబేద్కర్ జాతర కమిటీ ప్రధాన కార్యదర్శి ఈశ్వరమ్మ అంబేద్కర్ జాతర కమిటీ నాయకులు రమేష్ ,చంటి, పాండు ,హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# చెంచు గిరిజనులకు దుప్పట్లను పంపిణీ

### - చెంచు గిరిజనులకు అండగా సేవా కార్యక్రమాలు
### - మాజీ సింగిల్ విండో అధ్యక్షులు రంగినేని శ్రీనివాసరావు





**లింగాల, మేజర్‌న్యూస్:** నాగరిక జీవితానికి దూరంగా నల్లమల అటవీ ప్రాంతంలో జీవిస్తున్న చెంచు గిరిజనులకు అన్ని విధాలుగా అండగా నిలిచి ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సహకారంతో పలు సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్లు మాజీ సింగిల్ విండో అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రంగినేని శ్రీనివాసరావు అన్నారు. గురువారం మండల పరిధిలోని ఎర్ర పెంట లోని 150 మంది చెంచు గిరిజనులకు దుప్పట్లను పంపిణీ చేసి ఉదారత చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల అండగా నిలిచే కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళుతు న్నదని అన్నారు. చెంచు గిరిజనుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేసిన పథకాలను సద్వినియోగ పరుచుకొని అన్ని రంగాలలో రాణించాలని కోరారు. వెనుకబాటుతనానికి చదువుకోక పోవడమే కారణమని కాబట్టి చిన్నారులను చదివించాలని కోరారు. చెంచు గిరిజనులకు చేయూత అందించడానికి అటవీలో నివసించే చెంచు గిరిజనులకు, మైదాన ప్రాంతంలోని పేదలకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. బ్రిటిష్ నుండి విముక్తి కలిగిస్తూ భారతదేశానికి స్వాతంత్రం సాధించిన పార్టీగా అధికారంలోకి వచ్చి భారతదేశానికి సుదీర్ఘకాలం పరిపాలన అందించి దేశ పురోగమననికి పాటుపడిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని అన్నారు. పేదలకు అండగా ఉంటూ వారి అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు అందరిని భాగస్వాములు చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. పేదలకు అండగా నిలుస్తూ మండలంలో సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగేశ్వరరావు, మాజీ వైస్ ఎంపీపీ నారాయణ గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పూజారి వెంకటయ్య, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివ తదితరులు పాల్గొన్నారు.

## టెన్త్ మరియు ఇంటర్ ఫలితాల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

### - మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి - అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్




**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** రానున్న బోర్డు పరీక్షలను దృష్టిలో పెట్టుకొని 10వ, ఇంటర్ విద్యార్థులు బాగా చదివి మంచి ఫలితాలు సాధించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని మర్రికుంటలో ఉన్న తెలంగాణ గిరిజన సంక్షేమ బాలికల పాఠశాల, కళాశాలను సందర్శించారు. త్వరలో ఇక్కడ విద్యార్థులకు కోడింగ్ పాఠశాల పేరుతో ఆన్లైన్ ద్వారా పైతాన్ కోడింగ్ క్లాసులు ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో వసతులపై ఆరా తీశారు. అనంతరం అదనపు కలెక్టర్ పాఠశాలలోని కిచెన్, వంట సామాగ్రి భద్రపరిచే గదులను తనిఖీ చేశారు. వంట సామాగ్రి స్టాక్ కు సంబంధించిన రిజిస్టర్ లను చెక్ చేశారు. స్టాక్ వచ్చినప్పుడు మెస్ కమిటీ విద్యార్థులు సంతకం చేస్తున్నారా అని ప్రశ్నించారు. స్టాక్ వచ్చినప్పుడు విద్యార్థుల సమక్షంలోనే దించుకోవాలని సూచించారు. వంట సామాగ్రి నాణ్యత, ఎక్స్పైరీ డేట్ పని సరిగా చెక్ చేయాలని చెప్పారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాబోయే బోర్డు పరీక్షలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు బాగా చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ఉపాధ్యాయులు సైతం విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయాలన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. విద్యార్థులకు భోజనం వడ్డించే ముందు సూపర్వైజర్లు తిని రుచి చూడాలని, ఆ తర్వాతే విద్యార్థులకు వడ్డించాలని చెప్పారు.జిల్లా గిరిజన సంక్షేమ అధికారి బీరం సుబ్బారెడ్డి, ప్రిన్సిపల్ సరస్వతి, తదితరులు అదనపు కలెక్టర్ వెంట ఉన్నారు.

## మహిళా సంఘాలు బ్యాంకు రుణాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి సాధించాలి

### - ఏపిఎంల సమావేశంలో అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** స్వయం సహాయక మహిళా బృందాలకు సెర్ప్ ద్వారా అమలవుతున్న బ్యాంకు రుణాల లక్ష్యాలను సకాలంలో సాధించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ ఆదేశించారు గురువారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో మహిళా సంఘాలకు బ్యాంకు రుణాల లక్ష్యాల విషయమై ఏపీఎంలు, సీసీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మహిళల ఆర్థిక అభ్యున్నతి కోసం ఇందిరా మహిళా శక్తి లో భాగంగా సెర్ప్ ద్వారా అమలు చేస్తున్న బ్యాంకు రుణాల లక్ష్యాలను సకాలంలో సాధించాలని ఆదేశించారు. డిసెంబర్ 31 లోపు 90 శాతం రుణ లక్ష్యాలను సాధించాలని ఆదేశించారు. అదేవిధంగా, మహిళా సంఘాల్లో లేని వారిని గుర్తించి వారితో కొత్తగా స్వయం సహాయక బృందాలను ఏర్పాటు చేయాలని సూచించారు. రుణ లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయని పానగల్ మండల ఏపీఎంను సస్పెండ్ చేయాలని, గోపాల్పేట మండలం ఏపీఎంకు షోకాస్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆదనపు కలెక్టర్ రుణాల మంజూరీ విషయంలో బ్యాంకుల నుంచి ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించాలని ఎల్డీఎంకు సూచించారు. సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఉమాదేవి, లీడ్ బ్యాంకు మేనేజర్ కౌశల్ కిషోర్ పాండే, గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారులు, ఏపీఎంలు, సీసీలు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే



**బిజినపల్లి మేజర్ న్యూస్ :** బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలేఅని జ్యోతిరావు పూలే విగ్రహ ఆవిష్కరణ కమిటీ గౌరవ సలహాదారు అంతటి రాజేందర్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కమిటీ సభ్యులు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా అంతటి రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ బిజినపల్లిలో త్వరలో ఆవిష్కరించబోతున్న మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహావిష్కరణ చరిత్రలో నిలిచిపోయేలా ఉండాలన్నారు. వెనుకబడిన బడుగు, బలహీన వర్గాలు అవకాశాలను అందిపుచ్చుకుని విద్య, ఉద్యోగ, ఆర్థిక రంగాలలో మరింతగా ఎదగడమే పూలేకు నిజమైన నివాళులు అని పేర్కొన్నారు. సమాజంలో కుల, లింగ వివక్షతకు తావు లేకుండా అన్ని వర్గాలకు విద్య అందాలని, విద్య ద్వారానే బలహీన వర్గాలు సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని పూలే భావించారన్నారు. అంటరానితనం, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వ్యక్తి పూలే అన్నారు. మహిళలు చదువుకుంటేనే అసమానతలు తొలగిపోతాయని భావించి మొదట తన భార్య సావిత్రీబాయిని విద్యావంతురాలిని చేసిన గొప్ప ఆచరణ వాది అని కొనియాడారు. సమావేశంలో జ్యోతిరావు పూలే, విగ్ర ఆవిష్కరణ చైతన్య కమిటీ కన్వీనర్, ఊరుకొండ రఘుబాబు,దాసర్ల వెంకటస్వామి, కో కన్వీనర్లు బంగారి పర్వతాలు,భగవంతు గౌడ్, వంగ రామన్ గౌడ్, కత్తె ఈశ్వర్, సత్యశిల సాగర్, చెన్నయ్య, దాసర్ల సైదులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**చిన్నంబావి మేజర్ న్యూస్:** కొప్పునూర్ గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిది. సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన చిన్నంబావి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగ బిచుపల్లి యాదవ్ చిన్నంబావి మండల పరిధిలోని కొప్పునూరు గ్రామంలో భాధిత లబ్ధిదారుల పేర్లు 1)%ఙ% సంజీవరెడ్డి %ూ/శీ% మిథున్ రెడ్డి 60000/- 2) బడికల సాయి %ూ% /0 బడికల నరసింహ 33000/- 3) బంకుమీది రాధమ్మ %ష% /0 కాంతారెడ్డి 12000/- రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిది నుండి మంజురు చేసిన చెక్కులను నేడు కొప్పునూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి భాధితులకు పంపిని చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగ బిచుపల్లి యాదవ్, బడికెల బాలు యాదవ్, బంకిమీది చక్రధర్ రెడ్డి , కేశిరెడ్డి, పెద్ద చిన్నారెడ్డి, అగ్గన్నగారి సుదర్శన్ రెడ్డి, పసుల భరత్, తెలుగు పెద్ద గోవిందు, వడ్డే నరసింహ, జంగ వెంకటయ్య, వడ్డే చెన్న రాయుడు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు. చెక్కులను పొందిన లబ్దిదారులు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు కి కృతజ్ఞతలు తిలిపారు

## రాష్ట్రస్థాయి టాలెంట్ టెస్ట్ విద్యార్థికి సన్మానం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ మీడియం పదో తరగతి చదువుతున్న విద్యార్థి అఖిల్ రాష్ట్రస్థాయి టాలెంట్ టెస్ట్ కు ఎంపికైనందుకు హెచ్ఎం ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు జిల్లా స్థాయిలో నిర్వహించిన జీవశాస్త్రం టాలెంట్ టెస్టులో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక అయినట్లు తెలిపారు సహాయ సహకారాలు అందించిన ఉపాధ్యాయులు శోభారాణి సంధ్య అర్జున్ టీచర్లకు సన్మానించారు డి మమత ఎం ధర్మరాజు ఎస్ శేషయ్య ఉపాధ్యాయులు విద్యార్థికి నగదు ప్రోత్సాహకంగా బహుమతిగా అందజేశారు ఈ కార్యక్రమంలో హెచ్ఎం రమాకాంత్ ఉపాధ్యాయులు ఉన్నారు

## మాల మహానాడు నాయకుల అరెస్ట్



**ఆలంపూర్ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలోని ఎస్సీ వర్గీకరణ వద్దు అంటూ చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టిన మాల మహానాడు నాయకులను అలంపూర్ ఎస్సై వెంకటస్వామి రాష్ట్ర మాల మహానాడు ప్రధాన కార్యదర్శి తుమ్మల రవికుమార్ అలంపూర్ తాలూకా మాల మహానాడు ఇన్చార్జి రంగమునిలను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు. ఎస్సీ వర్గీకరణ వద్దని తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు పిలుపుమేరకు రాష్ట్రంలోని ఉన్న అన్ని మారముల గ్రామాల మాల మహానాడు నాయకులు తరలి వెళ్లడానికి సిద్ధంగా ఉన్న వారిని పోలీసులు అరెస్టు చేయడం ఎట్టి పరిస్థితులలో ఎస్సీ వర్గీకరణ కాకుండా మాలలందరూ ఐకమత్యంతో అడ్డుకుంటామని ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు ప్రధాన కార్యదర్శి తుమ్మల రవికుమార్ అన్నారు. ఆయా రాజకీయ పార్టీ నాయకులు మాల మాదిగలకు కొట్లాటలు పెట్టించి ఎస్సీ వర్గీకరణ పేరుతో రాజకీయాలు చేస్తున్నారని రాజకీయ నాయకులు పెడుతున్న కుంపలాటలను తోటి మాదిగ సోదరులు గమనించి ఎస్సీ వర్గీకరణ కాకుండా ఉన్న రిజర్వేషన్లకు ఎక్కువ పెంచుకునే విధంగా సహాయ సహకారాలతో మాల మాదిగలు కలిసి ముందుకు వెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. మాల సోదరులు గత 30 సంవత్సరాల నుండి చాలా ఓపికతో ఉన్నారని కానీ కొంతమంది రాజకీయ నాయకులు పెట్టిన గొడవల వల్ల మాలలకు ఇబ్బందికరమైన విషయం మాలలను మోసం చేయాలని విషయాలలో రాజకీయ పార్టీలు మాలలను మోసం చేస్తున్నారని అన్నారు . ఎట్టి పరిస్థితులలో ఇకమీదట తెలంగాణ రాష్ట్రంలో మాలలకు మోసం చేసి స్పందించేది లేదని మాలలు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న దాదాపు 30 నుంచి 40 లక్షల మంది ప్రభుత్వాలపై పోరాడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల శ్రీవారిని దర్శించుకున్న మాజీ మంత్రి వి .శ్రీనివాస్ గౌడ్



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** తిరుమల తిరుపతి శ్రీవారిని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ గురువారం దర్శించుకున్నారు ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ప్రజలకు, ఆంధ్ర ప్రాంతంతో ఉన్న ఏకైక సంబంధం తిరుపతి. తెలంగాణలో పుట్టిన ప్రతి బిడ్డ తిరుపతిలో తలనీలాలు సమర్పించుకోవాలి, మొక్కుకోవాలి. రెండు రాష్ట్రాలు కలిసి ఆంధ్రప్రదేశ్ గా ఉన్నప్పుడు, ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేది. రెండు రాష్ట్రాలు విడిపోయిన తర్వాత తెలంగాణ ప్రభుత్వంతో పాటు, టీటీడీ పాలకమండలి ఎలాంటి ఇబ్బందులు లేకుండా గతంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు, జగన్ మోహన్ రెడ్డి ఉన్నప్పుడు కొనసాగింపుగా దర్శనాలు జరిగాయి. కానీ ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే తెలంగాణ సామాన్య ప్రజలు కానీ, రాజకీయ నాయకులు కానీ, వ్యాపార వేత్తలకు డిఫరెన్స్ కనిపిస్తున్నాయి. ఇది మంచి పరిణామం కాదు, టీటీడీ పాలక మండలి అంటే మాకు చాలా గొప్ప గౌరవం ఉంది. తిరుపతి దేవుడు అంటే ప్రపంచానికే దేవుడు. ఈ ప్రాంతంలో ఉన్నంత మాత్రాన మాది అని దేవుని విషయంలో అనుకోవద్దు, అలా అనుకుంటే ఆ దేవునికి కూడా కోపం వస్తుంది. తెలంగాణ, ఆంధ్ర ప్రజలకు, నాయకులకు, వ్యాపారవేత్తలను ఒకే మాదిరిగా ఉండాలి. అనుభవజ్ఞులైన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సరిచేయవలసిన బాధ్యత ఉంది. గత 10 సంవత్సరాలలో హైదరాబాద్ లో కానీ, తెలంగాణ లో ఆంధ్రా ప్రజలను కానీ వ్యాపారస్తులను కానీ భేదాభిప్రాయాలు లేకుండా చూడడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత తెలంగాణలో ఆంధ్రా వ్యాపారస్తులే లాభపడ్డాడు. తెలంగాణలో టీటీడీకి కళ్యాణ మండపాల కొరకు స్థలాలు ఇవ్వడం గొప్ప సంకల్పంగా, అదృష్టంగా భావిస్తాం. వచ్చే భక్తులకు రూమ్స్, దర్శనంలో చాలా ఇబ్బందులు పడుతున్నాము. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు ఇచ్చిన మాదిరిగా తిరుమల కొండ పైన కాటేజ్ నిర్మాణానికి తెలంగాణకు 1 ఎకరం స్థలం ఇవ్వాలని గతంలో కోరడం జరిగింది. టీటీడీ పైన అపారమైన గౌరవంతో తెలపడం జరిగిందని మాజీ మంత్రివి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు

# నాలుగవ రోజు కొనసాగిన సీఎం కప్ ఆటల పోటీలు



**నారాయణపేట మేజర్ న్యూస్:** సీఎంకప్‌లో భాగంగా జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో గురువారం నాడు స్థానిక మినీ స్టేడియం క్రీడా మైదానంలో జిల్లాస్థాయి ఖోఖో ఆటల పోటీలు ప్రారంభమయ్యాయి. బాలికల విభాగంలో 14, బాలుర విభాగంలో 14 జట్లు పాల్గొన్నాయి. డివైఎస్ఓ శెట్టి వెంకటేష్ పర్యవేక్షణలో సాయంత్రం వరకు నిర్విరామంగా కొనసాగాయి. ఈ కార్యక్రమంలో ఎస్జిఎఫ్ కార్యదర్శి గొడుగు నరసింహులు, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటప్ప, వ్యాయామద ర్శకులు పారిజాత, కృష్ణవేణి, స్వప్న, రూప, మీనా కుమారి, రత్నయ్య, శ్రీధర్ గౌడ్, మౌలాలి, నరసింహారెడ్డి, వెంకటేష్, నెల్సన్, నవీన్, చక్రవర్తి, జగదీష్ గౌడ్, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు. నారాయణపేట ను స్పోర్ట్స్ హబ్ గా తీర్చిదిద్దాలని మాజీ డిసిసి అధ్యక్షులు మరియు నారాయణపేట నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కుంభం శివకుమార్ రెడ్డి అన్నారు. సీఎం కప్ లో భాగంగా జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో నాలుగవ రోజు గురువారం నాడు స్థానిక మినీ స్టేడియం క్రీడా మైదానంలో ఖో ఖో పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ.. క్రీడాకారులు నిరంతరం సాధన చేస్తూ ఉండాలన్నారు. స్థానిక ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి జాతీయస్థాయి లో స్కేటింగ్ ఆడారని అంతేకాకుండా రాష్ట్ర స్థాయిలో బాస్కెట్బాల్ క్రీడలో ప్రతిభను కనబరిచారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఒలంపిక్ హబ్ గా మార్చాలన్నదే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ధ్యేయమన్నారు. అందుకే ఇటీవల స్పోర్ట్స్ యూనివర్సిటీ నెలకొల్పడానికి కృషి చేశారన్నారు. స్నేహపూర్వక వాతావరణంలో క్రీడా పోటీలను నిర్వహించాలన్నారు. బాలికల విభాగంలో మొదటి బహుమతి మక్తల్ మండలం, రెండవ బహుమతి కృష్ణ మండల్, బాలుర విభాగంలో మొదటి బహుమతి నారాయణపేట మండల్, ద్వితీయ బహుమతి మద్దూరు మండల్ కైవసం చేసుకున్నాయి. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివరెడ్డి, మాజీ చైర్మన్ బండి వేణుగోపాల్, యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు కోట్ల రవీందర్ రెడ్డి, గందే చంద్రకాంత్, మాధవరెడ్డి, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్‌కి వినతి



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ శ్రీమతి సిక్తా పట్నాయక్ కి సిఐటియు జిల్లా కార్యదర్శి బాల్ రామ్ మధ్యాహ్న భోజన కార్మికులు గురువారం రోజు వినతిపత్రం అందజేశారు. 9 వ తరగతి,10 వ తరగతి కోడి గుడ్ల బిల్లులు,మరియు మెస్ బిల్లు గత 10 నెలలుగా పెండింగ్లో ఉన్నాయని, మూడు నెలలుగా వేతనాలు పెండింగ్లో ఉన్నాయని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఎక్కడో జరిగిన ఫుడ్ పాయిజన్ పేరుతో భోజనం పరిశీలన పేరుతో రోజుకు ముగ్గురు నుండీ నలుగురు అధికారులు సందర్శిస్తున్నారని భోజనం చేస్తున్నారు. మెనూ పాటించడం లేదని, రుచి సరిగ్గా లేదని, వేధింపులకు గురి చేస్తున్నారు. నాణ్యమైన బియ్యం సప్లై చేయకపోవడం వలన బియ్యం పొతం చేసుకోవడానికి ఒక మనిషిని కేటాయించి అర్థిక భారం భరిస్తున్నామన్నారు మేము వేధింపులతో మానసికంగా పని వత్తిడితో తీవ్ర ఒత్తిడికి గురవుతున్నామని ఆవేదనతో తెలిపారు. ప్రభుత్వం ఇచ్చే గుడ్డు రేటుకు మార్కెట్ గుడ్డు రేటు చాలా తేడా ఉందని దీంతో ఒక్క గుడ్డు మీద రెండు రూపాయిలు అదనంగా ఆర్థిక భారం పడుతుందని వారు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని, కోడిగుడ్డుకు సపరేట్ బడ్జెట్ కేటాయించాలని, మూడు నెలలుగా పెండింగ్లో ఉన్న గౌరవ వేతనం వెంటనే విడుదల చేయాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో మన భోజన కార్మిక సంఘం నాయకులు యాదమ్మ, మహాదేవమ్మ ,జ్యోతి ,రామేశ్వరి, ఫాతిమా,సాధక్ ఖాతున్ , సరళ భారతి తదితరులు ఉన్నారు

## పెద్దమందడి కేజీబీవీలో మంచినీటి పునరుద్ధరణకు చర్యలు : స్టార్టర్‌కు మరమత్తు



**పెద్దమందడి మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల విద్యాలయంలో మంచినీటికి సంబంధించిన సంపు మోటర్ స్టార్టర్ పనిచేయకపోవడం వల్లకస్తూర్బా పాఠశాలలో విద్యార్థులు మంచినీటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్య గత కొన్ని రోజులుగా ఉన్నప్పటికీ విద్యార్థులు అలాగే నెట్టుకొస్తున్నారు గురువారం సూర్య దిన పత్రికలో వచ్చిన కథననికి స్పందించిన జిల్లా కలెక్టర్ మరియు విద్యాశాఖ అధికారులు వెంటనే మరమ్మతు చేయించి విద్యార్థుల కు మంచినీటి సమస్యను తీర్చాలని సిబ్బందికి ఆదేశాలు ఇవ్వడంతో కస్తూర్బా ఎస్ ఓ గురువారం పాఠశాలలో విద్యుత్ హెల్పర్ తో స్టార్టర్కు రిపేరు చేయించి మంచినీటి ని పునరుద్ధరించినట్లు జి సి డి ఓ శుభ లక్ష్మి మండల విద్యాధికారి బాణం విష్ణు తెలిపారు..

## నేడు సున్నపు సుభాష్ దినకర్మ



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన సున్నపు రాధాకృష్ణ తనయుడు సన్నపు సుభాష్ దినకర్మ శుక్రవారం రాజాపూర్ మండల కేంద్రంలోని వారి నివాసంలో నిర్వహిస్తున్నట్లు మీసేవా రాధాకృష్ణ గురువారం పేర్కొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం నిర్వహించే ఈ దినకర్మలో మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన మిత్రులు, బంధువులు ప్రతి ఒక్కరూ పాల్గొని సుభాష్ పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని రాధాకృష్ణ విజ్ఞప్తి చేశారు.

## గుదిబండలో ఇండ్ల ఇంటింటి సర్వే



**దేవరకద్ర మేజర్‌న్యూస్:** దేవరకద్ర నియోజకవర్గం దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం నాడు గుదిబండ గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్లు సర్వేలో గ్రామ నక్ష సర్వేలో భాగంగా లబ్ధిదారుల ఇళ్లను దింపారు. ఈ కార్యక్రమంలోపంచాయతీ కార్యదర్శి సింధు. శ్రీనివాస్ రెడ్డి. అమరేశ్వర్ రెడ్డి .చంద్ర రెడ్డి. జైపాల్ రెడ్డీ .నర్సిములు రామన్ గౌడ్ పాల్గొన్నారు.

## 108 ఉద్యోగికి జాతీయ ఉత్తమ అవార్డు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట మండల కేంద్రంలోని పేరపల గ్రామానికి చెందిన రాజ్ కుమార్‌కు 108 అంబులెన్స్‌లో ఉత్తమ సేవలు అందించడంతో జాతీయ ఉత్తమ అవార్డు దక్కింది. గత పది సంవత్సరాలు నుంచి ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ గావిధులు నిర్వహిస్తున్నాడు. తన విధి నిర్వహణలో భాగంగా జాతీయస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి, తెలంగాణ రాష్ట్రం నుంచి నియోనేటల్ అంబులెన్స్ లో నవజాత శిశువునురక్షించినందుకు జాతీయస్థాయిలో ఉత్తమ108 ఉద్యోగి అవార్డును జీవీకే ఈఎంఆర్ఐ ఫౌండర్ చైర్మన్ జీవీ కృష్ణారెడ్డి ,తెలంగాణ రాష్ట్ర108 స్టేట్ హెడ్ ఖలీదు చేతుల మీదుగా హైదరాబా దులోని తాజ్ కృష్ణ హొటల్లో అందుకోవడం జరిగింది. ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగి అవార్డు మన నారాయణపేట జిల్లాకు రావడం అనేది ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ అధికారి రవికుమార్, జిల్లా ప్రోగ్రాం అధికారి రాఘవేందర్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఉత్తమ ఉద్యోగి అవార్డు పొందిన రాజ్ కుమార్ ను జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, వారి కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు అభినందించారు

## ముందస్తుగా మాల మహానాడు నాయకుల అరెస్టు



**అమరచింత, మేజర్ న్యూస్:** ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ గురువారం చలో అసెంబ్లీకి వెళ్తున్న మాల మహానాడు నాయకులను అమరచింతలో ముందస్తుగా పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో ఉంచారు. ఈ సందర్భంగా మాల మహానాడు మండల కన్వీన ర్ వీధి విష్ణువర్ధన్ మాట్లాడుటూ ఎస్సీ వర్గీకరణ వల్ల మాలలకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రతి ఒక్కరు ఖండించాలని కోరారు. పోలీసులు ఎన్ని నిర్బంధాలు చేసిన భయపడకుండా మాలల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల ప్రధాన కార్యదర్శి ఏ. రామస్వామి, గౌరవ సలహాదారులు రామ్మూర్తి లు అరెస్టు అయిన వారిలో ఉన్నారు.

## ఎన్నికల విధుల పట్ల అవగాహన కలిగి ఉండాలి - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** గ్రామ పంచాయతీ ఎన్నికల విధుల నిర్వహణకు నియమించిన నోడల్ అధికారులు తమ విధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు.గురువారం కలెక్టర్ కార్యాలయ మినీ సమావేశ మందిరం లో గ్రామ పంచాయతీ రెండవ సాధారణ ఎన్నికలు 2025 నిర్వహణకు నియమించిన నోడల్ అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల ననుసరించి త్వరలో జరుగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు వివిధ విభాగాలలో 12 మంది నోడల్ అధికారులను నియమించినట్లు తెలిపారు.మ్యాన్ పవర్ మేనేజ్ మెంట్ నోడల్ అధికారిగా రెవెన్యూ డివిజనల్ అధికారిని, బ్యాలెట్ బాక్స్ ల నిర్వహణ నోడల్ అధికారిగా జిల్లా పశు సంవర్ధక అధికారిని, ట్రాన్స్పోర్ట్ నోడల్ అధికారిగా జిల్లా రవాణా అధికారిని, శిక్షణా నోడల్ అధికారిగా జిల్లా విద్యాశాఖ అధికారిని, మెటీరియల్ మేనేజ్మెంట్ నోడల్ అధికారిగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని, మోడల్ కోడ్ అమలు,ఖర్చు అకౌంట్ నిర్వహణ నోడల్ అధికారిగా డి.అర్.డి. ఓ ను,ఎన్నికల వ్యయం పర్యవేక్షణ నోడల్ అధికారిగా జిల్లా సహకార అధికారిని, అబ్జర్వర్ల నోడల్ అధికారి గా జిల్లా పౌర సరఫరాల అధికారిని, బ్యాలెట్ పేపర్,పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారిగా జడ్ పి. సి. ఈ. ఓ ను, మీడియా కమ్యూనికేషన్ నోడల్ అధికారిగా జిల్లా పౌర సంబంధాల అధికారిని, హెల్ప్ లైన్ ఫిర్యాదుల పరిష్కారం నోడల్ అధికారిగా పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ ను, రిపోర్ట్స్,రిటర్న్స్ నోడల్ అధికారిగా జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారిని నియమించినట్లు తెలిపారు. నోడల్ అధికారులు ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఆయా పనుల నిర్వహణకు సంసిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,డి.పి. ఓ పార్థసారథి తదితరులు పాల్గొన్నారు

## అర్హులైన రైతులకు పీఎం కిసాన్ లబ్ధి చేకూరేలా కృషి చేయండి

### - నాగర్‌కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం ద్వారా నాగర్ కర్నూల్ జిల్లాలో అర్హులైన రైతులకు పీఎం కిసాన్ లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. గురువారం నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి వ్యవసాయ అధికారులకు పీఎం కిసాన్ సమృద్ధి యోజన పథకంపై అవగాహన కల్పించేందుకు నిర్వహించిన సమావేశానికి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం, దీని లక్ష్యం. చిన్న మరియు సన్నకారు రైతులందరికీ సంవత్సరానికి 6000 రూ వరకు కనీస ఆదాయ మద్దతును అందించడం అని తెలిపినారు పీఎం-కిసాన్ పథకం కింద, వారి పేరు మీద సాగు భూమి ఉన్న అన్ని రైతు కుటుంబాలకు, వారి భూమి పరిమాణంతో సంబంధం లేకుండా సంవత్సరానికి రూ.6,000 ఆదాయ మద్దతు లభిస్తుందని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ వివరించారు. ఈ పథకం రైతులకు వ్యవసాయం మరియు అనుబంధ కార్యకలాపాలకు మరియు వారి గృహ అవసరాలకు సంబంధించిన అనుబంధ ఆర్థిక సహాయాన్ని అందిస్తుందన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో 2019వ సంవత్సరానికి సంబంధించిన పాస్ పుస్తకాలు కలిగి ఉండి అర్హులైన రైతులకు పీఎం కిసాన్ సమృద్ధి యోజన పథకం ద్వారా లబ్ధి చేకూరిలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు.ఇప్పటివరకు నాగర్ కర్నూలు జిల్లాలో 1,94,908 మంది రైతులకు పీఎం కిసాన్ సమృద్ధి యోజన పథకం ద్వారా ఇప్పటివరకు 565.22 కోట్ల రూపాయల నగదు రైతుల అకౌంట్లో డబ్బులు జమ అయ్యాయని కలెక్టర్ తెలిపారు.కేంద్ర ప్రభుత్వం ద్వారా రైతులకు అందించే పీఎం కిసాన్ సమృద్ధి యోజన పథకం కింద జిల్లాలో అర్హులైన రైతులను గుర్తించి నమోదు ప్రక్రియను వేగవంతం పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. కేవైసీని తప్పనిసరిగా చేయించాలని అన్ని పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గ్రామస్థాయిలో రైతులకు పథకంపై అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి రైతుకు లబ్ధి చేకూరేలా కృషి చేయాలని సూచించారు. పిఎం కిసాన్ యోజన కింద, ప్రభుత్వం అర్హులైన రైతులకు ఒక్కొక్కరికి రూ. 2000 చొప్పున మూడు సమాన వాయిదాలలో సంవత్సరానికి రూ. 6000 ఆర్థిక సహాయం అందిస్తుందని తెలిపారు. ఈ మొత్తాన్ని నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తారని, కలెక్టర్ తెలిపారు ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి చంద్రశేఖర్, మండల స్థాయి వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దళితులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి : సిపిఎం పార్టీ జిల్లా నాయకులు రాజు



**ఆలంపూర్ మేజర్ న్యూస్ :** అల్లంపూర్ పట్టణం సంత మార్కెట్ కాలనీ దళితులకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు రాజు, దేవదాసు ,ఎంఆర్పిఎస్ టిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెడ్డి పోగు ప్రేమదాసు, డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం ఎమ్మార్పీఎస్ టీఎస్ సంఘాల ఆధ్వర్యంలో సంత మార్కెట్ కాలనీ దళితులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు అంతకుముందు సొంత మార్కెట్ కాలనీ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రం తాసిల్దార్ మంజుల కు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2009 అక్టోబర్ 2న వచ్చిన వరదలకు గ్రామంలో ఉన్న ప్రజలతో పాటు సొంత మార్కెట్ కాలనీ దళిత వాడ కూడా ముంపుకు గురైందని నేటికీ 15 సంవత్సరాలు గడుస్తున్న దళితులకు ఇండ్ల స్థలాలు కేటాయించకపోవడం దళితుల పట్ల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు గ్రామం సెంటర్లో తాసిల్దార్ కార్యాలయం దగ్గర్లో ఉన్న దళితవాడ ముంపుకు గురై 150 దళిత కుటుంబాలు దుర్భరమైన జీవితం గడుపుతున్న అధికారులు పాలకులు స్పందించి ఇండ్ల స్థలాలు చూపించకపోవడం దారుణమని అన్నారు ముంపుకు గురైన ప్రజలకు ఇండ్ల స్థలాల పట్టాలు ఇచ్చి దళితులకే పట్టాలు ఇవ్వకపోవడం ఏంటని ప్రశ్నించారు జిల్లా కలెక్టర్ అల్లంపూర్ తాసిల్దార్ కార్యాలయాల ఎదుట గతంలో ధర్నాలు చేసిన ఇండ్ల స్థలాలు కేటాయించడం లేదని అన్నారు వరద బాధితుల కోసం కొనుగోలు చేసిన 43 ఎకరాలలో సంత మార్కెట్ దళితులకు కూడా అక్కడే ఇళ్లస్థలాలు ఇవ్వాలని కోరారు ప్రభుత్వం ఖాళీ స్థలాలు గూర్చి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కొరకు 5 లక్షలు మంజూరు చేయాలని కోరారు ఇండ్ల స్థలాలు లేక ఇందిరమ్మ పథకం క్రింద లబ్ధి పొందడంలో దళితులు అనర్హులు అయ్యే అవకాశం ఉందని అన్నారు జనవరి 5 లోపు ఇండ్ల స్థలాలు కేటాయించాక పోతే తాసిల్దార్ కార్యాలయం ముందు నిరవధిక నిరాహార దీక్షలు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ టౌన్ కార్యదర్శి వెంకటస్వామి నాయకులు నరసింహ అయ్యప్ప మౌలాలి గంగన్న దళితులు అబ్రహం ఏసేపు సత్యం రాజు మద్దిలేటి శేషమ్మ నయోమి పకీరమ్మ రుతమ్మ రవణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నిందితుడికి 10 సం.రాల కఠిన కారాగార జైలు శిక్ష, 55 వేల జరిమానా విధింపు

### - జిల్లా యస్.పి యోగేష్ గౌతమ్ ఐ.పి. యస్

**మక్తల్ మేజర్ న్యూస్** మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో యువతిని పెళ్లి చేసుకుంటానని మోసం చేసిన నిందితునికి గురువారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ 10 సంవత్సరాల కఠిన కారాగార జైలు శిక్ష తో పాటు 55 వేల రూపాయల జరిమానా విధించడం జరిగిందని జిల్లా యస్.పి యోగేష్ గౌతమ్ ఐపీఎస్ ప్రకటనలో తెలిపారు. మక్తల్ పట్టణనికి చెందిన యువతి, ఈడిగి రాజేష్ గౌడ్ %ం/శీ% చంద్ర శేఖర్ గౌడ్ వయస్సు 26 సం. లు మక్తల్ అంబేద్కర్ నగర్ కాలనీ కి చెందిన వ్యక్తి నన్ను ప్రేమిస్తున్నానని, పెళ్లి చేసుకుంటానని చెప్పి హైదరాబాద్ తీసుకెళ్లి అక్కడ అద్దె భవనంలో ఉంటూ సహజీవనం చేస్తూ ఉండేవారిమని కొన్ని రోజుల తర్వాత రాజేష్ గౌడ్ వాళ్ళ ఇంట్లో పెద్దవాళ్ళు ఒప్పుకుంటాలేరని నన్ను అవాయిడ్ చేస్తూ ఉండి తరుచుగా నన్ను నానా బూతు మాటలు తిడుతూ వేధించినాడు పెళ్లి చేసుకుంటానని చెప్పి నన్ను శారీరకంగా అనుభవించిన రాజేష్ గౌడ్ పై చట్టరీత్య చర్య తీసుకోవాలని 28.08.2021 న మక్తల్ పోలీస్ స్టేషన్లో ఆ యువతి ఫిర్యాదు ఇవ్వగా అప్పటి మక్తల్ యస్.ఐ రాములు కేసు నమోదు చేయగా అప్పటి మక్తల్ సీఐ శంకర్ కేసు ఇన్వెస్టిగేషన్ చేసి చార్జిషీట్ కోర్టులో నమోదు చేశారు. ప్రస్తుత సీఐ చంద్రశేఖర్ ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డిల ఆదేశాల మేరకు కోర్టు డ్యూటీ ఆఫీసర్లు కబీర్, బీమ్ రాజ్ , కోర్టు లైజనింగ్ ఆఫీసర్ కృష్ణయ్య గౌడ్ కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆకుల బాలప్ప కోర్టులో వాదనలు వినిపించగా గురువారం నిందితునిపై నేరం నిరూపన అయినందున జిల్లా జడ్జి తీర్పును వెలువరించడం జరిగిందని యస్.పి తెలిపారు. ఈ కేసులో బాగా పనిచేసిన పోలీస్ అధికారులను, పబ్లిక్ పాసిక్యూటర్, కోర్టు డ్యూటీ ఆఫీసర్లను యస్.పి అభినందించడం జరిగింది. నారాయణపేట జిల్లా పరిధిలో మహిళలను, అమ్మాయిలను వేధించిన, నేరాలకు పాల్పడిన చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని యస్.పి హెచ్చరించారు.

## మాలల పంతం వర్గీకరణ అంత




**తెలకపల్లి మేజర్ న్యూస్ :** అక్రమ అరెస్టులతో మాలలను అణచివేయాలని చూస్తే ఉద్యమం ఇంకా ఎక్కువ ఎగిసిపడుతుందని చెల్లని వర్గీకరణను మాల మాదిగల మధ్య చిత్తుపెట్టి 59 కులాలకు అన్యాయం చేయాలని చూస్తున్న పార్టీలకు బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయని కాబట్టి ఈ రాజ్యాంగపరంగా వచ్చిన పదవులను అనుభవిస్తూ రాజ్యాంగానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్న నాయకులకు తప్పకుండా బుద్ధి చెబుతామని చెల్లని వర్గీకరణ గురించి రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించి నిర్ణయించాలని వర్గీకరణకు వత్తాసు పలికే వారికి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నామని తెలియజేస్తున్నాం అసెంబ్లీ ముట్టడికి ముందస్తుగా అరెస్టునాగర్ కర్నూల్ జిల్లా తెల్కపల్లీ మండల నాయకులుఈ కార్యక్రమంలో నాగర్ కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి గాజుల భాస్కర్,తుమ్మ బొందయ్య, తుమ్మ కురుమయ్య, తుమ్మ చెన్నయ్య, తుమ్మ చరణ్, కలమంద విజయ్, తుమ్మ నరసింహ, తుమ్మ రవీందర్, దాదామాని కేశవులు, సంకి శ్రీకాంత్తదితరులు పాల్గొన్నారు.

## గడ్డితో పాటు ట్రాక్టర్ దగ్ధం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట మండలం బొమ్మను పాడు గ్రామంలో గురువారం ఉదయం పశుగ్రాసం లోడ్ చేసుకుని ఇంటికి తరలిస్తుండగా అగ్నిప్రమాదం జరిగి గడ్డితో పాటు ట్రాక్టర్ దగ్ధం అయిపోయింది.దాంతో రైతుకు తీవ్ర నష్టం జరిగింది.బొమ్మన్ పాడుకు చెందిన రైతు గొల్ల పెంటప్ప వరి గడ్డివాము, ట్రాక్టర్లో వేసుకొని వస్తుంటే, జంపర్లు తగిలి గడ్డి వాముకు, తగలడం వల్ల మంటలు అంటుకున్నాయి.గడ్డి కావడంతో క్షణాల్లో గడ్డితోపాటు, ట్రాక్టర్ ట్రాలీ పూర్తిగా కాలిపోవడం జరిగింది., ఫైర్ ఇంజన్ చేరుకొని మంటల్ని పూర్తిగా అదుపు చేసిన అప్పటికే గడ్డి మొత్తం బూడిద అయిపోయింది.దాంతో రైతుకు తీవ్ర నష్టం జరిగింది. పరిహారం ఇచ్చి ఆదుకోవాలని రైతు పెంటప్ప అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## పదోన్నతి పై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సత్కారం




**మక్తల్ మేజర్ న్యూస్** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల విద్యాశాఖలో పదోన్నతులు, బదిలీలు చేపట్టిన నేపథ్యంలో పట్టణంలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాల జిపిలో విధులు నిర్వహిస్తున్నటువంటి ఉపాధ్యాయులు పదోన్నతి పై వెళ్లినటువంటి శాంతలక్ష్మీ యల్.యఫ్.యల్ హెచ్‌యంగా నేరేడుగం పాఠశాలకు, కుర్మయ్య యస్ఏ ముడుమల్ పాఠశాలకు, తిరుమలరావు యస్.ఏ చంద్రశేఖర్ యస్.ఏ గుడేబలూరు పాఠశాలకు ప్రమోషన్ పై వెళ్లిన ఉపాధ్యాయులకు పాఠశాల ఎల్ ఎఫ్ ఎల్ హెచ్ ఎం పరంధాములు ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మక్తల్ మండల విద్యాధికారి అనిల్ గౌడ్, ఉపాధ్యాయ బృందం దీప, బాబు, అశోక్, అశోక్, విశ్రాంత ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి తో పాటు విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు ఉన్నారు

## విద్యుత్ శాఖ ఎస్ఈని కలిసిన కాంగ్రెస్ పార్టీ యువనాయకులు



**మద్దూరు మేజర్‌న్యూస్:** విద్యుత్‌శాఖ ఎస్ఈ సంజీవ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ యువనయాకులు మర్యాదపూర్వకం గా కలిసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది అలాగే మద్దూరు మండలం లోనీ కొన్ని తండల లో విద్యుత్ సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందిఈ కార్యక్రమంలో కొడంగల్ కాంగ్రెస్ పార్టీ యువ నేత సంతోష్ రాథోడ్ బంజారా సమైక్య రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ శ్రవణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## డీఎస్సీ 2024 ఉపాధ్యాయుల జీతాలు వెంటనే చెల్లించాలి



**మక్తల్ మేజర్‌న్యూస్** డీఎస్సీ 2024 ద్వారా అక్టోబర్ నెలలో సీఎం చేతుల మీదుగా నియామకాలు అందుకున్నటువంటి నూతన ఉపాధ్యాయులకు మూడు నెలలు అయినప్పటికీ కూడా జీతాలు ఇవ్వకపోవడం శోచనీయం. ఈ విషయన్ని సంబంధిత అధికారులు సీరియస్‌గా తీసుకొని నూతన ఉపాధ్యాయులకు వెంటనే జీతాలు చెల్లించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మక్తల్, మగనూర్, కృష్ణ మండలాల పక్షాన మక్తల్ ట్రెజరీ ఆఫీసర్ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మక్తల్ ,మాగనూర్, కృష్ణ మండలాల అధ్యక్షులు రవీందర్, బాబు రెడ్డి, నరసింహులు ప్రధాన కార్యదర్శి రాకేష్ కుమార్, ప్రహల్లద్, నరసింహ, రాజాంజనేయులు, సురేష్, జగదీష్, రాము, ప్రవర్ధన్, కురుమయ్య, నరసింహులు, వెంకటయ్య, రవి, శివరాజ్, జంబన్న, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం పుల్కేపాడు గ్రామానికి చెందిన ఆదిరాల వెంకటయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి ఆర్థిక సహాయం కింద 5000 రూపాయలు పంపించగా కాంగ్రెస్ నాయకులు ఆ కుటుంబానికి అందజేశారు మృతి చెందిన విషయాన్ని ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలారెడ్డి రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి మానవతా దృక్పథంతో రూపాయలు పంపించగా కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంకటస్వామి యూత్ అధ్యక్షుడు కర్ణాకర్ ఉపాధ్యక్షుడు చరణ్ కుమార్ బంగారయ్య బి రాములు కృష్ణయ్య పర్వతాలు సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ తదితరులున్నారు

## లక్ష్మీనారాయణకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు

### - హర్షం వ్యక్తం చేసిన తెలంగాణ సాహితీ



**పాలమూరు మేజర్‌న్యూస్:** ప్రముఖ కవి కథానికుడు వ్యాసకర్త విమర్శకుడు తెలుగుకవి అయిన పెనుగొండ లక్ష్మీనారాయణకు ఈ ఏడాదికి గాను కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు వరించడం హర్షదాయకమని తెలంగాణ సాహితీ మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం.డి. ఖాజా మైనద్దీన్, కొప్పోలు యాదయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రామిక పక్షపాతిగా రచనలు చేస్తూ అన్యాయం మొలిచిన చోట దోపిడి పై తన కలాన్ని, గళాన్ని ఎలుగెత్తి చాటిన కవి పెనుగొండ లక్ష్మీనారాయణకు కేంద్ర సాహిత్య అవార్డు రావడం అభినందనీయమన్నారు. అభ్యుదయ రచయితల సంఘంలో వివిధ పదవులను పోషించి ప్రస్తుతం జాతీయ అధ్యక్షునిగా సైతం సేవలందిస్తున్నారని తెలిపారు.

## పామిరెడ్డిపల్లిలో ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వేను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

### - లబ్ధిదారుల జాబితాను వెంటనే ప్రభుత్వానికి అందించండి



**పెద్దమందడి మేజర్‌న్యూస్:** పెద్దమందడి మండలం పామిరెడ్డిపల్లి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలోఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం చేపట్టింది ఇట్టి కార్యక్రమంలో 660 మంది లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకున్నారు మన ప్రియతమ నాయకులు వనపర్తి శాసనసభ్యులు తూడి మేగా రెడ్డి ఆదేశాల మేరకుప్రభుత్వం చేపట్టిన సర్వే కార్యక్రమంలో అందరినీ త్వరితగతిన సర్వే చేసి ప్రభుత్వంకి సకాలంలో రిపోర్ట్ అందజేయాలని పంచాయతీ కార్యదర్శిని గ్రామ కాంగ్రెస్ నాయకులు కోరడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఇందిరా లక్ష్మారెడ్డి గారు మధిర శ్రీశైలం చందు నరేష్ కృష్ణ నరసింహ పంచాయతీ కార్యదర్శి స్రవంతి తదితరులు పాల్గొనడం జరిగింది

## భూక్యా మనీషా ఎంతోమందికి ఆదర్శం : వీసీ ఆచార్య శ్రీనివాస్



**మహబూబ్‌నగర్ పియు మేజర్‌న్యూస్:** హెచ్డిఎఫ్సి బ్యాంకులో సేల్స్ ఆఫీసర్‌గా ఎన్నికైన ఎంబీఏ విభాగ విద్యార్థిని భూక్యా మనీషను గురువారం పీయూ అభినందించారు. ఉపకులపతి ఆచార్య శ్రీనివాస్ ఇటీవల పీ యూ క్యాంపస్‌లో హెచ్డిఎఫ్సి బ్యాంకు వారు ప్రాంగణ ఎంపికలు నిర్వహించగా ఎంబిఏ విద్యార్థిని మనీషా 5.6 లక్షల వార్షిక వేతనంతో ఎన్నికయ్యారని తెలిపారు.ఈ మేరకు వీసీ ఆమెకు నియామక పత్రం అందజేశారు. సెలవుల్లో ఉపాధి హామీ పథకం పనులకు వెళుతూ, క్యాంపస్ సెలక్షన్‌లో ఎంపిక కావడం ఎంతో మంది విద్యార్థులకు ఆదర్శం అని వీసీ అన్నారు. ఓఎస్‌డి డా మధుసూదన్ రెడ్డి, విభాగధిపతి డా నాగసుధ, ఉపాధి కల్పనాధికారి డా అర్జున్ కుమార్, పీఆర్‌ఓడా రవికుమార్ పాల్గొన్నారు.

## అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు

### - ఏఎంసీ వైస్ చైర్మన్ శేఖర్ గౌడ్



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** అర్హులైన నిరుపేదలకు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతుందని, గ్రామాల్లో ప్రతి నిరుపేదలను గుర్తించి తప్పనిసరిగా ఇందిరమ్మ ఇల్లు కేటాయించడం జరుగుతుందని ఉమ్మడి బాలానగర్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శేఖర్ గౌడ్ అన్నారు. గురువారం రాజాపూర్ మండలంలోని ఖానాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న ఇందిరమ్మ సర్వేలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామంలో అర్హులైన వారిని గుర్తించేందుకు ప్రతి ఇంటికి తిరిగి సర్వే చేస్తున్నట్లు ఆయన తెలిపారు. బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తున్న జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి సమక్షంలో నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు త్వరలోనే చేకూరుతాయని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అమిత్ షా వ్యాఖ్యలపై దళిత సంఘాల నిరసన

**అమ్రాబాద్ మేజర్‌న్యూస్:** ఈరోజు నాగర్‌కర్నూల్ జిల్లా అమలాపాల్ మండలం అంబేద్కర్ చౌరస్తాలో.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ని పార్లమెంట్ ఆవరణంలో అవమానించే విధంగా మాట్లాడిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మ అంబేద్కర్ చౌరస్తాలో దహనం చేయడం జరిగింది తక్షణమే మంత్రి పదవి నుంచి తొలగించాలని యురేనియం వ్యతిరేక పోరాట సమితి కన్వీనర్ కల్మలానాసరయ్య నాయకులు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. భారతదేశవ్యాప్తంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారమే వ్యవస్థ నడుస్తుందని, పార్లమెంట్ కూడా భారత రాజ్యాంగం నిర్మాణం ప్రకారమే నడుస్తుందని, అలాంటి పార్లమెంటులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్నీ అవమానించడం తగదని ,తక్షణమే అమిత్ షాను మంత్రి పదవి నుంచి తొలగించి, భారతదేశ ప్రజలకు, అందరికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల నాయకులు యువకులు పెద్దలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.సింగిల్ విండో డైరెక్టర్ రాజారాం గౌడ్ జిల్లా అధ్యక్షుడు జక్క బాలకృష్ణయ్య మండలం అంబేద్కర్ సంఘం అధ్యక్షులు ఎల్ల స్వామి అనిల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దివాకర్ బాల సాయిలు పాల్గొన్నారు

***అమిత్ షా వ్యాఖ్యలు దేశానికి అవమానకరం – కేవిపిఎస్***

**పాలమూరు మేజర్ న్యూస్:** రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై అవమానకరమైన వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూంమంత్రి అమిత్ షా పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలని కెవిపిఎస్ నాయకులు డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రి అమిత్ షా పై ఎస్సి ఎస్టీ కేసు నమోదు చేయాలని కెవిపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం అంబేద్కర్ చౌరస్తాలో మూతికి నల్ల బట్టలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఏం మాణిక్య రాజు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానపరిచిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను భర్త రఫ్ చేయాలని డిమాండ్ చేశారు. అహంకార పూరితమైన,తిరస్కార స్వరంతో అమిత్ షా మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు.భారతదేశ లౌకిక, ప్రగతిశీల రాజ్యాంగ రూపశిల్పి పైన చూపిన గౌరవాన్ని, అపహాస్యం చేయడానికి ప్రయత్నించారని విమర్శించారు, ఈ అవమానకరమైన వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ హెూం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని, బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. హెూం మంత్రి వ్యాఖ్యలు కేవలం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ పైన చేసినవి మాత్రమే కాదని,సామాజిక న్యాయం కోసం పోరాటాన్ని కొనసాగిస్తున్న లక్షలాది మంది అణగారిన వ్యక్తులకు జరిగిన అవమానమని ఆవేదన వ్యక్తం చేశారు.భారత రాజ్యాంగంపై బీజేపీ చేస్తున్న దాడికి వ్యతిరేకంగా భారత ప్రజల నుంచి పెరుగుతున్న ప్రతిఘటన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. అన్ని సామాజిక ప్రజాసంఘాలతో కలిసి రాష్ట్ర వ్యాప్త నిరసనలు చేపడుతామని చెప్పారు. కార్యక్రమంలో కేవీపీఎస్ టౌన్ కార్యదర్శి ఆదివిష్ణు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ప్రశాంత్ భరత్,సురేష్ పాల్గొన్నారు.













**అమరచింత, మేజర్ న్యూస్:** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమాన పరుస్తూ పార్లమెంటులో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా మాట్లాడిన తీరును ఖండిస్తూ గురువారం అమరచింత మున్సిపాలిటీలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర దళిత సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దళిత హక్కుల పోరాట సమితి, దళిత సంఘం, మాల మహానాడు నాయకులు రవీందర్, భాస్కర్, అబ్రహం లు మాట్లాడుతూ భారతదేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ను పార్లమెంటులో భగవంతుని కంటే తక్కువ చేసి చూపించడం అమిత్ షా మాట్లాడడం సరైనది కాదని ఖండించారు. అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ను మంత్రివర్గం నుండి తొలగించాలని వారు డిమాండ్ చేశారు. దేశంలో బడుగు, బలహీన, వర్గాలకు రాజ్యాంగ పలాలు అందించిన ఘనత అంబేద్కర్ కే దక్కుతుందని వారు కొనియాడారు. బిజెపి నాయకులు దేశంలో ఏదో ఒకచోట అంబేద్కర్ పై లేనిపోని వ్యాఖ్యలు చేస్తూ విషం కక్కుతున్నారని వారు మండిపడ్డారు. అమిత్ షా దేశంలోని ప్రజలందరికీ క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్యాంసుందర్, ఎర్రన్న, దినకర్ తదితరులు పాల్గొన్నారు.

***కేంద్ర హెూం మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలి***

***– అంబేద్కర్ జాతర కమిటీ***

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా అంబేద్కర్ జాతర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో నిన్నటి పార్లమెంటు సమావేశాలలో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నామాన్ని మళ్లీ మళ్లీ స్మరించడం కంటే దేవుడిని స్మరిస్తే ఏడు జన్మలకు సరిపడా స్వర్గమైన దొరుకుతుందని కేవలం నమ్మకానికి మాత్రమే పరిమితమైన దేవుడికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మధ్య పోలిక చూపుతూ అంబేద్కర్ గారిని అవమానపరిచిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా వ్యాఖ్యలను నిరసిస్తూ అంబేద్కర్ చౌరస్తలో కేంద్ర హెూం మంత్రి అమీషా దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ జాతర కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి ఈశ్వరమ్మ. కుల నిర్మూలన పోరాట సమితి జిల్లా నాయకులు చంటి. ప్రజా కళా మండలి జిల్లా అధ్యక్షులు బి రమేష్. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు వెంకటప్ప.మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు టి మాధవ్. మాదిగ జేఏసీ మక్తల్ నియోజకవర్గ అధ్యక్షులు కే పాండు. అంబేద్కర్ నాయకులు హనుమంతు శేషు బాలరాజ్. ఎం రాజు ఎల్లప్ప.కృష్ణమూర్తి స్వేరో సర్కిల్ కురుమప్ప తదితరులు పాల్గొన్నారు

**కోస్గి మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ను ఉద్దేశించి కేంద్ర మంత్రి అమితాషా చేసిన వ్యాఖ్యల పట్ల దళిత సంఘాలు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.గురువారం గుండు మాల్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన చేపట్టారు.అనంతరం తెలంగాణ ప్రజా ఉద్యమ నాయకులు గౌరగళ్ల కృష్ణ మాట్లాడుతూ కేంద్రహెూం మంత్రి అమిత్ షా అంబేద్కర్ పట్ల మాట్లాడిన తీరు యావత్ దేశ ప్రజలను కించపరిచే విదంగా ఉందన్నారు.అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వలనే అమితాషా కేంద్ర హెూం శాఖ మంత్రి ఆయినా విషయం మర్చిపోయారని అన్నారు. అంబేద్కర్ ను కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేయడం సరికాదని, హెూంమంత్రి వ్యాఖ్యలు వెన్నక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో వివిధ ప్రజా సంఘాల నాయకులు సోలాపురం రమేష్ బాబు, బొర్ర వెంకటయ్య, పిరంగి శివన్న, పిరంగి దస్తయ్య, వేపూర్ రామకృష్ణ, గౌండ్యాల వెంకటయ్య, మాల శ్రీనివాస్, సందనోళ్ల కృష్ణయ్య, బర్రె కృష్ణయ్య, నల్లగాళ్ళ కృష్ణయ్య, మాలేకాడి అంజి బాబు, వేపూర్ దస్తయ్య, సోలాపురం వెంకట్రాములు, మాల నర్సిములు, జోగామోళ్ళ వెంకటయ్య, మాల మొగులయ్య, కోళ్ళ గోపాల్, సోలాపురం పెంటప్ప, డబ్బు దస్తయ్య, దండు కృష్ణ ముదిరెడ్డి పల్లి, సాదిక్, వడ్ల శ్రీనివాస్,బొర్రా భారత్,బర్రె కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

**పాలమూరు మేజర్ న్యూస్ :** పార్లమెంటు సాక్షిగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా అవమానకరంగా మాట్లాడారని, వెంటనే హెూం మంత్రి పార్లమెంట్ సభ్యత్వం, రద్దుచేయాలని, దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని గురువారం దళిత సంఘాల ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ కార్యాలయం ముఖ ద్వారం ముందు ధర్నా చేపట్టారు. దేశంలో సామాజిక న్యాయం కోసం, పోరాటాలు కొనసాగిస్తున్న, లక్షలాదిమంది అనగారిన వర్గాల వ్యక్తులకు జరిగిన అవమానం అని,అమిత్ షా, బిజెపి పార్టీ ఆలోచనలు కులతత్వంతో ఉన్నాయని, రాజ్యాంగం పట్ల వీరికి గౌరవం లేదని మరోసారి రుజువైందన్నారు. దేశంలో నీ, ప్రజలు ప్రజాస్వామ్యవాదులు, అమిత్ షా చేసిన వాక్యాలను తీవ్రంగా ఖండించాలని వారు కోరారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దళితులపై దాడులు చేస్తూ, రాజ్యాంగం పై దాడి చేస్తుందని, రాజ్యాంగాన్ని మార్చేసి, మనస్మృతిని తీసుకురావడానికి తీవ్ర ప్రయత్నం చేస్తుందన్నారు. కార్యక్రమంలో కెవిపిఎస్, ఎమ్మార్పీ ఎస్ఆర్ఆర్, ఆది జాంబవ అరుంధతి, బుద్ధిష్టి సొసైటీ, పాంథర్స్, బహుజన మహనీయుల శోభయాత్ర జిల్లా రాష్ట్ర నాయకులు,జుట్ల, హనుమంతు, ఆది లక్ష్మయ్య, సింగిరెడ్డి పరమేశ్వర్, ఎం కుర్మయ్య, డాక్టర్ నాగయ్య ,ప్రవీణ్ కుమార్, పాతూరు రమేష్, బాలకృష్ణయ్య, టంకర రాములు పాల్గొన్నారు

**గోపాలపేట మేజర్ న్యూస్ :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర పై కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వాక్యాలు యావత్ దళితులను కించపరిచేలా ఉన్నాయని వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొంకి వెంకటేష్ అన్నారు జెమిలి ఎలక్షన్లో బిల్లు తీసుకువచ్చి రాజ్యాంగాన్ని తమ చేతిలోకి తెచ్చుకునేలా బిజెపి వివరిస్తుందని ఆరోపించారు గత రెండు రోజుల క్రితం రాజ్యాంగం పై జరిగిన చర్చల్లో రాజ్యాంగం పై మాకు నమ్మకం ఉంది రాజ్యాంగ మాకు అన్ని ఇచ్చిందని చెప్పిన బిజెపి ఇప్పుడు రాజ్యాంగాన్ని మార్చే కుట్రకు తలపిందన్నారు అంబేద్కర్ను కించపరిచేలా చేసిన వ్యాఖ్యలను దేశ ప్రజలందరూ గమనిస్తున్నారు అని వివరించారు దేశవ్యాప్తంగా ఉన్న దళితులంతా ఏకమై అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై స్పందించాలని కోరారు అంబేద్కర్ అంటే ఎంత చిన్నచూపు ఉందో వ్యాఖ్యలతోనే అర్థమవుతుందని అన్నారు భారతదేశంలోనే ప్రతి ఒక్కరు అంబేద్కర్ చూపించే మార్గంలో నడవాలని సూచిస్తున్నారని 25% దళితులు ఉన్న వారికి హక్కులు అందడం లేదని వెంకటేష్ అన్నారు యావత్ భారతదేశానికి క్షమాపణలు చెప్పాలని మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు

# జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ నూతన క్యాలెండర్ 2025 ను గురువారం కల్వకుర్తి పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ ప్రాంగణంలో ఆవిష్కరించారు. మొదట వాసవి అమ్మవారికి జిల్లా అధ్యక్షుడు బచ్చు రామకృష్ణ ఆలయ చైర్మన్ జూలూరు రమేష్ బాబు ఆర్యవైశ్య నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కల్మచర్ల రమేష్, కోశాధికారి శివా జగదీశ్వర్, అదన ప్రధాన కార్యదర్శి శ్రీధర్, పియర్వో మిర్యాల రాజయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శివాలయం శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ కొండూరు గోవర్ధన్, కల్వ రమేష్, వాస శేఖర్, మేడిశెట్టి సురేష్, ఉప్పు ఆంజనేయులు, జూలూరి బాలస్వామి,గుండ కృష్ణయ్య, వాసవి క్లబ్ సభ్యులు ఆంజనేయులు, అశోక్ బాదం రాఘవేందర్, ఆవోప కార్యదర్శి శోభన్ బాబు, జిల్లా పిఆర్ఓ సభ్యులు కొండూరు కృష్ణయ్య, దాచేపల్లి మనోహర్ దాచేపల్లి తిరుపతయ్య, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ డివిజన్ కార్యదర్శి పాపిశెట్టి శ్రీనివాస్, గందె రవి, రైస్ మిల్లర్లు ఆర్యవైశ్య సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

## - సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రాములు



**పాలమూరు మేజర్ న్యూస్:** గత 15 సంవత్సరాలుగా పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ రాములు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక టీటీడీ కార్యాలయం ఎదురుగా నిరసన వ్యక్తం శిక్షణ ఉద్యోగుల కార్యక్రమంలో ఆయన పాల్గొని సంపూర్ణ మద్దతు తెలిపారు. కాంట్రాక్టు ఉద్యోగులకు మినిమం టైమ్ స్కేల్ అమలు చేయాలని, ఉద్యోగాలను క్రమబద్ధీకరణ చేయాలని, విద్యాశాఖలో విలీనం చేసి కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేయాలని, సమగ్ర శిక్షలో పనిచేస్తున్న మహిళా కాంట్రాక్టు ఉద్యోగులకు కేజీబీవీ ఉద్యోగులతో సమానంగా వేతనం, 180 రోజుల ప్రసూతి సెలవులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

## మాల మహానాడు నాయకులు ముందస్తు అరెస్ట్



**మక్తల్ మేజర్న్యూస్** మాల మహానాడు ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడికి వెళు న్న మక్తల్ మండల కార్యవర్గాన్ని పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బండారి బాలు మాట్లాడుతూ... ప్రభుత్వం పాసిస్ట్ విధానాలు అవలంబిస్తున్న తీరు శోచనీయం అని బండారి బాలు ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే బేషరతుగా విడుదల చేయాలని ఇలాంటి అరెస్ట్ లతో ఉద్యమాన్ని ఆపలేరు అన్నారు. మాల మహానాడు మండల క్రియాశీల కార్యకర్త బండారి ఆనంద్ మాట్లాడుతూ పోలీసులు ప్రభుత్వానికి వత్తాసు పలుకుతూ ఏకపక్షంగా ఉండటం సబబు కాదని ప్రజాపక్షం ఉండాలని హితవు పలికారు. ప్రభుత్వం దళిత ఉద్యమాలను అణచివేత తో నియంతను తలపిస్తుంది అని ప్రజా వ్యతిరేక విధానాలు విడనాడాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో బండారి చెన్నప్ప, బండారి మాధవ్, బండారి బసప్ప, బండారి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షా వ్యాఖ్యలపై దళిత సంఘాల నిరసన

**కల్వకుర్తి మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ కించపరిచే విధంగా కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా మాట్లాడిన మాటలకు నిరసనగా గురువారం కల్వకుర్తి పట్టణంలో అఖిలపక్షం, దళిత, గిరిజన సంఘం నాయకుల ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. అనంతర పాలమూరు చౌరస్తాలో రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో ఆనంద్ కుమార్, సుదర్శన్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, గోరటి శ్రీను, షేక్ ఎజాస్, భూపతిరెడ్డి, సంజీవ్ యాదవ్, ఏపీ మల్లయ్య, పరశురాములు, చంద్రకాంత్ రెడ్డి, రమ కాంత్ రెడ్డి, చిత్తారి శ్రీను, సంతు యాదవ్, రామరాజు, పాండు గౌడు, దున్న సురేష్, శ్రీకాంత్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

***బాబాసాహెబ్ అంబేద్కర్ను అవమానించిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలి***

***– జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయిబాబా***

**పాలమూరు మేజర్ న్యూస్ :** పార్లమెంటు సాక్షిగా తిన్నావా భారత రాజ్యాంగ నిర్మాత దళిత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ను అవమానించిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షావెంటనే రాజీనామా చేయాలని జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయి బాబా డిమాండ్ చేశారు. బుధవారం పార్లమెంట్లో కేంద్ర మంత్రి అమిత్ షా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో కేంద్ర హెూంమంత్రి అమీషా దిష్టిబొమ్మను గురువారం తెలంగాణ చౌరస్తాలో దహనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు మారుగల సాయిబాబా మాట్లాడుతూ పార్లమెంట్లో కేంద్రమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు అంబేద్కర్ను అవమానించేలా మాట్లాడటం దుర్మార్గమని, రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్, ప్రధాని నరేంద్ర మోడీ గారు ట్విస్టర్లో అమిత్ షా మద్దతుగా పోస్టులు పెట్టడం అత్యంత బాధాకరమన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ను, రాజ్యాంగాన్ని అవమానపరిచే విధంగా అమిత్ షా మాట్లాడడం సరికాదని, రాష్ట్రపతి ద్రౌపతి ముర్మ్ వెంటనే స్పందించి ప్రధాని తో పాటు కేంద్ర మంత్రులు అందరినీ డిజాల్వ్ చేస్తూ ఆదేశాలు ఇవ్వాలని కోరారు. కేంద్ర మంత్రులు,నరేంద్ర మోడీ పార్లమెంట్ ఎదురుగా అంబేద్కర్ కు, దేశ ప్రజలందరికీ బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ జనరల్ సెక్రెటరీ ఫాహీం, మహబూబ్నగర్ అసెంబ్లీ ఎస్సీ సెల్ కన్వీనర్ లక్ష్మణ్, మైనార్టీ సెల్ అసెంబ్లీ కన్వీనర్ ఫక్రు, మహబూబ్నగర్ మండల్ ఎస్సీ సెల్ నాయకులు నాగయ్య,ఎస్టీ సెల్ పట్టణ అధ్యక్షుడు రాజు నాయక్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మత్ అలీ , పట్టణ వైస్ ప్రెసిడెంట్ తాహెర్, మూవీస్, అఫ్సర్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రహీం, ఇమ్రాన్, ఎన్నారై అక్బర్,జహీర్ పాల్గొన్నారు.









***అమిత్ షాను సస్పెండ్ చేయాలి – బండారి సునంద***

**అలంపూర్ మేజర్ న్యూస్:** బాబా సాహెబ్ అంబేద్కర్ పేరును హేళనగా ఉచ్చరించిన అమిత్ షా, మోదీ క్షమాపణ చెప్పాలి చెప్పాలని బిఆర్ఎస్వి నాయకులు బండార సునంద అన్నారు జోగుళాంబ గద్వాల్: జిల్లా కేంద్రం లో విలేకర్ల సమావేశంలో బండారి సునంద్ మాట్లాడుతూ అంబేద్కర్ పేరును హేళనగా ఉచ్చరిస్తూ అమిత్ షా పార్లమెంటులో మాట్లాడిన తీరును బిఆర్ యస్ పార్టీ జిల్లా నాయకులు బండారి సునంద్ తీవ్రంగా ఖండించారు. ఈ దేశ ప్రజలకు అమిత్ షా, మోదీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ నీ అంతం చేయడానికి దిగి వచ్చిన ఆధునిక మనువే ఈ అమిత్ షా.. పార్లమెంట్ లో అంబేద్కర్ పై ఆయన చేసిన వ్యాఖ్యలని తీవ్రంగా ఖండిస్తున్నాం.అదే సమయం లో భారత రాజ్యాంగానికి మొదటి విలన్ బీజేపీ ఐతే,రెండవ విలన్ కాంగ్రెస్ పార్టీ..మూడవ విలన్ సోషలిస్టులూ.. అగ్ర వర్ణ, ఆధిపత్యం లో వున్న ప్రతి పార్టీ,ప్రతి సంస్థ అంబేద్కర్ కు, భారత రాజ్యాంగానికి బద్ద శత్రువులని ప్రకటిస్తున్నాం అని అన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగము రచించక పోతే నువ్వా అనుభవించే పదవి నికు వచ్చేదా కేంద్ర హెూం మంత్రి అని అన్నారు.

కాబట్టీ బేషరతు గా క్షమాపణ చెప్పాలి అని డిమాండ్ చేశారు లేకపోతే మంత్రి పదవీ నుండీ వేంటనే భర్తరఫ్ చేయాలీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సామజిక నాయకులు ప్రవీణ్ కుమార్ మరియు ఉదయ్ లు తదితరలు పాల్గోన్నారు.

**అలంపూర్ మేజర్న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అవమానకరమైన వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రాజు డిమాండ్ చేశారు. అల్లంపూర్ పట్టణంలో గురువారం అంబేద్కర్ విగ్రహం ఎదుట కెవిపిఎస్ మండల అధ్యక్షుడు వెంకటస్వామి ఆధ్వర్యంలో అమిత్ షా వ్యాఖ్యలకు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రాజు మాట్లాడుతూ రాజ్యసభలో హెూం మంత్రి అమిత్ షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై చేసిన అవమానకరమైన వ్యాఖ్యలను ఖండించారు. భారత లౌకిక ప్రగతిశీల రాజ్యాంగ రూపశిల్పి పై చూపిన ఆ గౌరవాన్ని అపహస్యం చేయడానికి అమిత్ షా ప్రయత్నించారని అవమానకరమైన వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ హెూం మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేంద్ర క్యాబినెట్ నుండి అమిత్ షా ను తొలగించాలని అన్నారు సామాజిక న్యాయం కోసం పోరాటాన్ని కొనసాగిస్తున్న లక్షలాదిమంది అణగారిన వర్గాల మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడారని రాజ్యాంగంపై బిజెపి చేస్తున్న దాడికి వ్యతిరేకంగా ప్రజలు సంఘటితం కావాలని పిలుపునిచ్చారు రాజ్యాంగం పట్ల నిజమైన గౌరవం లేదని ఇది మరోసారి రుజువు అయిందని ఎన్నికల సమయంలోనే కాకుండా ఆర్ఎస్ఎస్ బిజెపి తరచుగా వ్యక్తం చేసే ఆసనం భారతదేశంలో సామాజిక న్యాయం సమానత్వం కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పోరాడి నడిపిన ఉద్యమాలు ఆదర్శాల పట్ల వారి లోతైన విద్వేషాన్ని వెల్లడిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల అధ్యక్షుడు వెంకటస్వామి టౌన్ అధ్యక్షుడు అయ్యప్ప కార్యదర్శి మౌలాలి రైతు సంఘం నాయకుడు నరసింహ గంగన్న జయన్న చిన్న రాయుడు తదితరులు పాల్గొన్నారు.

## భూములు కోల్పోతున్న రైతుల వివరాలు భూసేకరణ పూర్తి చేయండి

### : జిల్లా ఆర్డీవో నవీన్



**దేవరకద్ర మేజర్‌న్యూస్:** డబుల్ రైల్వే లైన్ నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతుల వివరాలు వెంటనే స్వీకరించాలని మహబూబ్నగర్ ఆర్డిఓ నవీన్ రెవిన్యూ సూచించారు. మండల పరిధిలోని సమీపంలో ఉన్న రైల్వే పట్టాల సమీపంలో ఉన్న గ్రామ భూములు కోల్పోతున్న రైతుల భూసేకరణ పనులు త్వరలో పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. గురువారం తహసిల్దార్ కార్యాలయంలో ఆయన భూ సేకరణ పై ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబ్ నగర్ నుంచి కర్నూలు వరకు డబుల్ రైల్వే లైన్ పనులు చేసేందుకు రైల్వే అధికారులు కృషి చేస్తున్నారని కావున రెవెన్యూ అధికారులు మండల పరిధిలోని వెంకటాయపల్లి నుంచి మండలంలోని వివిధ గ్రామ సమీపంలో ఉన్నటువంటి రైల్వే పట్టాల సమీపంలో రైతుల భూముల సేకరణ పనులు త్వరలో పూర్తి ఏ విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తహసిల్దార్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కృష్ణయ్య, డిటి దీపిక తదితరులు ఉన్నారు.

## అమిత్ షా ను కేబినెట్ నుంచి బర్తరఫ్ చేయాలి

### - అసెంబ్లీ ఆవరణలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన

### - మఖ్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి



**మక్తల్ మేజర్ న్యూస్** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా ను వెంటనే కేబినెట్ నుంచి బర్తరఫ్ చేయాలని మఖ్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గురువారం అసెంబ్లీ ఆవరణలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం, ఇతర ఎమ్మెల్యేలలతో కలిసి నిరసన చేపట్టారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం కల్పించిన హక్కులతోనే అమిత్ షా కేంద్ర మంత్రి అయ్యారని గుర్తు చేశారు. అమిత్ షా ను తప్పించాలని డిమాండ్ చేస్తే బీజేపీ ఎంపీలు చేసిన తోపులాటతో లోక్ సభలో ప్రతి పక్ష నేత, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మోకాలికి గాయం అయిందని వాపోయారు. అమిత్ షాపై చర్యలు తీసుకునే వరకు తాము నిరసన బాట పడతామని హెచ్చరించారు.

## పీఆర్‌సీ వెంటనే అమలు చేయాలి

### - ఆల్ మే వా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఫారూఖ్ హుస్సేన్



**పాలమూరు మేజర్‌న్యూస్:** పిఆర్‌సిని వెంటనే అమలు చేయాలని ఆల్ మెవ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ ఫారూఖ్ హుస్సేన్ గురువారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగుల పీ ఆర్ సీ విషయంపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డి వెంటనే స్పందించాలని కోరారు. పీఆర్‌సీ కమిషన్ నుంచి రిపోర్ట్ తెప్పించుకొని 45 శాతం ఫిట్ మెంటును ప్రకటించి వెంటనే అమలయ్యేలా చూడాలని ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వం అహంకార వైఖరితో ఎవ్వరిని సంప్రదించకుండా ఏక పక్షంగా వ్యవహరించిందన్నారు. అత్యంత తక్కువగా కేవలం 5 శాతం మధ్యంతర భృతి ప్రకటించి చేతులు దులు పు కున్నదని తెలిపారు. అప్పటి ఆర్థిక మంత్రి హరీష్ రావు అందుకు సంబంధించి పూర్తి బాధ్యత వహించాలని పేర్కొన్నారు. ఉద్యోగస్తుల ఆర్తిక సమస్యల పరిష్కారం చేయాలని, పీఆర్‌సీ పెండింగ్ బిల్లులు, 4 డీఏలు ప్రకటించి నూతన ఏడాదిలోనైనా అమలయేలా ఆదేశాలు జారీ చేయాలని ముఖ్యమంత్రికి ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

### - విద్యార్థులతో కలిసి కలెక్టర్ సహపంక్తి భోజనం



**వంగూరు మేజర్ న్యూస్.** మధ్యాహ్న భోజనం అమలుతీరులో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. ఆయన గురువారం మండలంలోని జాజాల గ్రామం ప్రాథమికోన్నత ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అమలు చేస్తున్నారా లేదా అని పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని తిని రుచి చూడడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల ఆరోగ్యం మరియు చదువు అత్యంత ప్రాధాన్యమైనవని తెలిపారు. పాఠశాల వసతులు భోజనం నాణ్యత విషయంలో ఎలాంటి వ్యత్యాసం రావద్దని కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలలోని వసతులు విద్యార్థుల ఆహార మెనూ వంటగది పరిసరాలతో పాటు మధ్యాహ్న భోజనానికి వినియోగించే కూరగాయలు బియ్యాన్ని పరిశీలించారు. భోజన నాణ్యత పై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా మెనూ పక్కాగా అమలు చేయాలని వంట సిబ్బందికి స్పష్టం చేశారు. పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం విద్యార్థుల ఉపాధ్యాయుల హాజరును పరిశీలించారు. నిరంతరం ఆకస్మిక తనిఖీలు కొనసాగుతాయని ఏదేని లోపం వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు కార్యక్రమంలో అధికారులు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల సర్వే వేగంగా పూర్తి చేయాలి

### - ఇందిరమ్మ ఇళ్ల పథకం అర్హులైన వారికి లబ్ధి చేకూరాలి - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జరిపిస్తున్న మొబైల్ యాప్ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అధికారులకు సూచించారు. గురువారం కల్వకుర్తి నియోజకవర్గం పరిధిలోని చారగొండ మండలంలోని జూపల్లి గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రక్రియను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్వేయర్లు ఇంటింటికీ తిరుగుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం కోసం ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్న అర్జీదారుల వివరాలను సేకరిస్తున్న తీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్, వారికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం అర్హులైన ప్రతి ఒక్కరికి పక్క ఇండ్లు నిర్మించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా వ్యాప్తంగా ఇప్పటికే సర్వే నిర్వహించడం జరుగుతుందని, ప్రతిరోజు సర్వే నివేదికలు ప్రభుత్వానికి ఆన్లైన్ విధానం ద్వారా సమర్పించడం జరుగుతుందన్నారు, అధికారులు ఈ నెలాఖరులోగా నూటికి నూరు శాతం సర్వే పూర్తి అయ్యేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలను పాటిస్తూ, పొరపాట్లకు తావులేకుండా దరఖాస్తుదారుల వివరాలను ఆన్లైన్ మొబైల్ యాప్ లో జాగ్రత్తగా నమోదు చేయాలని సూచించారు. రోజుకు ఎన్ని కుటుంబాల వివరాలు నమోదు చేస్తున్నారు? సర్వే సందర్భంగా క్షేత్రస్థాయిలో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా? అని ఆరా తీశారు. శిథిలావస్థకు చేరిన పాతకాలం నాటి ఇళ్లలో నివాసం ఉంటున్న వారు ఎవరైనా వాటి స్థానంలో కొత్త ఇళ్లను నిర్మించుకునేందుకు ముందుకు వస్తే, అలాంటి వారి వివరాలను కూడా పూర్తిస్థాయిలో సేకరించి సర్వే యాప్ లో పొందుపర్చాలని అన్నారు. అర్హత కలిగిన కుటుంబాలకు ప్రభుత్వం ప్రాధాన్యత క్రమంలో నిరంతర ప్రక్రియగా ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయనున్న దృష్ట్యా, దరఖాస్తుదారుల వివరాల నమోదులో పొరపాట్లు లేకుండా జాగ్రత్తలు పాటించాలని అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఏమైనా సందేహాలు ఉంటే మున్సిపాలిటీ పరిధిలోని వారు వార్డు అధికారిని, గ్రామాల్లో ఉండే వారు పంచాయతీ కార్యదర్శిని సంప్రదించవచ్చని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, సూచించారు.

## ఈ నెంబర్లు నిషేధిత జాబితాలో లేవు - ఆలంపూర్ ఇన్చార్జి సబ్ రిజిస్టర్

**అలంపూర్ మేజర్‌న్యూస్:** అలంపూర్ మండలం పుల్లూరు గ్రామపంచాయతీకి చెందిన సర్వే నెంబర్లు 243/%ూ,299 ,300,301,250/ూ,250/దీ%, మరియు 273, సర్వే నెంబర్లు ప్రభుత్వ భూములు సీలింగ్ భూములు, భూదాన్ భూములు, వక్ఫోర్డుకు సంబంధించిన భూములు మా కార్యాలయముకు సంబంధించిన రికార్డులు నిషేధిత జాబితాలో లేవని పైన తెలిపిన సర్వే నెంబరు తాసిల్దార్ కార్యాలయం మరియు ఆర్డీవో కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి గాని ఎటువంటి నిషేదిత జాబితా పంపలేదు అని ఉండవెల్లి మండలం పుల్లూరు గ్రామం పంచాయతీకి చెందిన సర్వేనెంబర్ 451 ఉండవెల్లి తాసిల్దార్ లేఖనుండి బి / 84 2023,8ు4ు2024, ద్వారా నిషేధిత జాబితా చర్చబడిందని ఇన్చార్జి సబ్ రిజిస్టర్ తెలిపారు.

## జూనియర్ కళాశాలను ఆకస్మిక తనిఖీ చేసిన డిఐఈఓ



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను నాగర్ కర్నూల్ జిల్లా డిఐఇఓ వెంకటరమణ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రిన్సిపాల్ రామిరెడ్డి, లెక్చరర్స్‌తో సమావేశం ఏర్పాటు చేసి కళాశాలకు సంబంధించిన విద్య ప్రణాళికలను,రికార్డులను అడిగి తెలుసుకున్నారు, ఇంటర్ బోర్డు కమిషనర్ ఆదేశాల మేరకు విద్యార్థుల సంఖ్యను పెంచడమే కాక రిజల్ట్స్ శాతాన్ని పెంచాలని సూచించారు, అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ శ్రద్ధగా ఏకాగ్రతతో చదవాలని పలు సూచనలు చేశారు, కళాశాలలో విద్యార్థులకు యూనిఫామ్, ఐడి కార్డ్స్ ఏర్పాటు చేసి విద్యార్థుల్లో క్రమశిక్షణ పెంపొందించేలా కృషి చేసిన ప్రిన్సిపల్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వేణు, సదానందం గౌడ్, మహబూబ్ అలీ, మల్లేష్, భీమేష్, రాజేష్, బాలరాజ్, శ్రీనివాస్ ,మల్లికార్జున్, పరశు రాం,శ్రీనివాస్, జుబేర్, గిరిబాబు ,లక్ష్మీకాంత్ తదితరులు ఉన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల, ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు
నారాయణపేట జిల్లా : ఊట్కూర్, గుండుమాల్
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757